తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
1 నవంబర్ 2026
పేజీలు - 12

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- **వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి): భావి జీవితానికి బాటలు వేసుకుంటూ, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకుని విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు.

వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో శనివారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల, హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. హాస్టల్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కళాశాలలో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం స్టూడెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ హాస్టల్‌ను బీసీ విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉన్నందున, హాస్టల్‌ను బీసీ సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు (టేకోవర్ చేసేందుకు) ప్రతిపాదనలు రూపొందించి సంబంధిత శాఖకు పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్.. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయ పాలన పాటిస్తూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. హాస్టల్ విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి, వారికి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు హాస్టల్ విద్యార్థుల బాధ్యతను తీసుకొని వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థినులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ వరప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, స్ఫూర్తితో దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన మిగతా 15లో..

సింగరేణిలో అడ్డగోలుగా

అక్రమాల పర్వం?

- కార్యక్రమాల నిర్వహణలో అంచనాలకు మించి ఖర్చులు..
- పనుల కేటాయింపుల్లో పైరవీల రాజ్యం..
- పనుల పేరిట కమీషన్ల దందా..?
- తెరవెనుక అవినీతి మంత్రం..
- తెర ముందు అమాయక నటన..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): బొగ్గు ఉత్పత్తితో దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థలో అక్రమాలు, అవినీతి ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, సామాజిక బాధ్యత పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు, పనుల నిర్వహణలో అసలు ఖర్చులకు, లెక్కల్లో చూపిస్తున్న ఖర్చులకు పొంతన ఉంటోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వార్త మెయిన్ 7లో

నిజాయితీ ప్రతి ఒక్కరి బాధ్యత

- అవినీతి రహిత సమాజమే మన లక్ష్యం
- అవినీతి నిరోధక వారోత్సవాలు -2026 సందర్భంగా అవగాహన

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి) : విజిలెన్స్ వారోత్సవం-2026 సందర్భంగా అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా “ప్రొబిటీ ఫర్ ప్రాస్పెరిటీ – సత్యనిష్ఠతో సమృద్ధి” అనే నినాదంతో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందితో “అవినీతికి దూరంగా ఉంటూ, విధి నిర్వహణలో నిజాయితీ, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం” అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిజాయితీతో, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రభుత్వ అధికారులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయరాదని సూచించారు. అవినీతి వల్ల సమాజంపై పడే ప్రతికూల ప్రభావాన్ని వివరించారు. అవినీతిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు మరియు ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించేలా పనిచేయాలని పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా వెంటనే (ఏసీబీ) టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జీ మాట్లాడుతూ, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిజాయితీ మరియు నైతిక విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అవినీతిని నివారించడంలో పారదర్శకమైన పరిపాలన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అక్రమాలకు తావులేని విధానాలు, ఫిర్యాదులపై సత్వర చర్యలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, సంపత్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య, నాగూర్ల వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి) : త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న నాయకులకు,కార్య కర్తలకు పిలుపునిచ్చారు. చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు సందర్భంగా మీాజ ఎమ్మెల్సీ ఓట్ల విషయంలో అనుసరించవలసిన ప్రణాళిక పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య,రాష్ట్ర రైతు రుణవిమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేక కరువు వచ్చిందని అన్నారు. కొన్ని మండలాలను మాత్రమే కరువు ప్రాంతాలు గా ప్రకటించారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, రాబోయే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ ఓటర్లను నమోదు చేయించి బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తేనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన వారం అవుతామని అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్యపడవద్దని అందరి ని కాపాడుకునే బాధ్యత తమదేనని అన్నారు. మిగతా 15లో..

ప్రజల దృష్టి మళ్లించేందుకే మంత్రి శ్రీధర్ బాబు

పూజల పేరుతో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్!

బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్ ధ్వజం

కాటారం అక్టోబర్ 31 (జనం సాక్షి): మంథని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మరియు ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూర్తిగా విఫలమయ్యారని బి ఆర్ ఎస్ పార్టీ కాటారం మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి 420 హామీలు నేనే రాశానని చెప్పుకునే, శ్రీధర్ బాబు, ఇప్పుడు నియోజకవర్గంలో వెల్లువెత్తుతున్న ప్రజా వ్యతిరేకతను, కప్పిపుచ్చుకునేందుకే స్వామీజీలను, పీఠాధిపతులను కోట్ల రూపాయలు వెచ్చించి, హెలికాప్టర్లలో రప్పించి “అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్” చేస్తున్నారని విమర్శించారు.

ప్రతిపక్షంలో ఉండగా ఇదేవిధంగా స్వామీజీలను పీఠాధిపతులను, అవధానులను ఎందుకు తీసుకురాలేదు?

మంథని నియోజకవర్గంలో మహిళలు, నిరుద్యోగ యువత మరియు సాధారణ ప్రజల నుండి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేక, ప్రజల ఆలోచనా దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని భక్తి మార్గం వైపు మళ్లించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి గణపతి సచ్చిదానంద స్వామీజీని హెలికాప్టర్‌లో తీసుకువచ్చి పాదపూజల పేరిట ప్రచారం చేసుకుంటున్నారు. కంప్యూటర్ యుగంలో కూడా ప్రజలను ఆలోచించకుండా బానిసలుగా మార్చేందుకు మంత్రి ప్రయత్నిస్తున్నారు.

ప్రాజెక్టులు, నియోజకవర్గ అభివృద్ధి శూన్యం:

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కి ఇప్పటికీ అతి గతి లేకుండా పోయింది, పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెట్టి పంట పొలాలు పండకుండా ప్రజలకు కృత్రిమ కరువును ఏర్పాటు చేశాడు .నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయి. ఓట్లేసిన ప్రజల కోసం మరమ్మతు చేయని దేవరాంపల్లి, ధన్వాడ రోడ్డు గుంతలు, ఎక్కడో ఉండే స్వామీజీ వస్తున్నాడని నేడు రిపేరు చేయడం తాత్కాలిక రోడ్డు వేయించడం, హాస్యాస్పదం. సొంత మండలంలో తండ్రి కొడుకుల పాలనలో ఒక బస్టాండు లేదు, చెడు వ్యసనాలకు దూరమై, స్థానిక యువత ఆడుకోవడానికి ఒక మినీ స్టేడియం లేదు. పొరుగు నియోజకవర్గాలలో మీాల తో పోలిస్తే మంథనిలో గొప్పగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదు. నియోజకవర్గంలో వ్యాపార రంగం పూర్తిగా పడిపోయింది.

అమలుకాని గ్యారెంటీలు ఒ రైతు, సంక్షేమ సమస్యలు

రైతు భరోసా, రుణమాఫీ పథకాలు రైతులకు సక్రమంగా అందడం లేదు. వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా పెరుగుతూఉంది. నూతన వధువులకు తులం బంగారం, యువతులకు స్కూటీల హామీలు ఆవిరయ్యాయి. వయోవృద్ధులు, వికలాంగులకు పెంచాల్సిన పింఛన్లు పెంచలేదు. కొత్త పెన్షన్ల అమలు జాడలేదు. రాజీవ్ యువ వికాసం ఊసే లేదు, రూ. 5 లక్షల విద్యా భరోసా ఏటీఎం కార్డులు ఏమయ్యాయి, దళితులకు అంబేద్కర్ అభయహస్తం, జాబ్ క్యాలెండర్, పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయి. పరిశ్రమల మంత్రిగా ఉండి కూడా మంథని నియోజకవర్గానికి ఒక్క చిన్న పరిశ్రమను కూడా తీసుకరాకపోవడంతో నిరుద్యోగులు రోడ్డున పడి అడ్డా కూలీలుగా మారుతున్నారు, మంత్రిగారు మాత్రం ఏసీ కార్లలో తిరుగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అంతంత మాత్రంగానే తయారైంది. నియోజకవర్గానికి ఆపద సమయంలో ప్రాణాలు కాపాడడానికి సరిపడా అంబులెన్సులు అందుబాటులో ఉండడం లేదు. సొంత మండలంలోని కాటారంగ్రూాఎజ నీ, కనీసం 30 బెడ్ల ఆసుపత్రిగానో, మినీ మాతా శిశు కేంద్రం గా నైనా, కూడా మార్చలేని దీనస్థితిలో ఉన్నాడు. తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సైతం బిల్లులు రాక, ప్రభుత్వంపై తిరగబడుతున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, శ్రీధర్ బాబుస్వీయ ఆదేశాలతో, ప్రతిపక్షాల మీద చేస్తున్న ఫిర్యాదులతో అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. గతంలో ఈనియోజకవర్గంలో మరణించిన దళిత బాధిత కుటుంబాల పేరిట రాజకీయం చేసి, వారికి ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా ఎక్స్గ్రేషియా, కుటుంబానికి ఒక ఉద్యోగం, ఇప్పించలేకపోయారు, మంత్రిగారు ఆపదవి ఉండి ఏం లాభం లేక ఏం లాభం కమిషన్ల కోసం ఆలయాలను, కూల్చివేస్తూ నిధులను దారి మళ్లిస్తున్నారు. అందరికీ ఉపయోగపడే కంపెనీలను అందరికీ ఉపయోగపడే పెట్టుబడులను ఈనియోజకవర్గానికి తీసుకురావాల్సిన మంత్రి గారు గట్టి బలంగా ఉన్న గుడులను కూల్చివేసి తన జేబులు నింపుకుంటున్నాడు . మంథని ప్రజలకు కావాల్సింది స్వామీజీల పాదపూజలు, ప్రవచనాలు, డ్రామాలు కావు... శ్రీధర్ బాబు గారు రైతులకు పంట పొలాలకు నీరు, ఉపాధి, తాగునీరు, రోడ్లు, ఇచ్చిన హామీ రైతులకి 100% రుణమాఫీ, మరియు సంక్షేమ పథకాల అమలు. మీరు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మంథని ప్రజలకు, మహిళలకు, యువతకు ఎలాంటి విజ్ఞానము గానీ, ప్రయోజనము గానీ చేకూరదని గ్రహించాలి. భక్తి భావంతో ప్రశ్నించే శక్తిని ప్రజలు కోల్పోవాలని, ప్రజలు ఎవరూ తనను నిలదీయకూడదు అని, ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు గారు కళ్లబొల్లి మాటలు డైవర్షన్ పాలిటిక్స్ విడిచిపెట్టి, ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం చూపించాలి. అని డిమాండ్ చేశారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) :దేశ ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారత దేశ ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీ శంకర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయంలో కే-హబ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) :కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కే-హబ్ పనులను శనివారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. మూడు అంతస్తుల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించి, పనుల పురోగతి, ప్రస్తుత జరుగుతున్న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు కే-హబ్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డివిజినల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె హాబ్ నోడల్ అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గాంధీ చిత్రపటం వద్ద కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కీలక నిర్ణయాలు తీసుకోని దేశ అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత నేత ఇందిరాగాంధి అని ఆమె సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుండె కుమార స్వామి, మెంతుల రమేష్, జోరు వీరయ్య గౌడ్, కందిక సునీల్, వార్డు సభ్యులు ఈసంపెల్లి ఐలయ్య, మోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, శ్రీను, కొమురయ్య, సూత్రపు సుధాకర్, తోట రవి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్కు అశోక్

చెన్నారావుపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన అంబాల కోమల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, చెన్నారావుపేట మాజీ సొసైటీ డైరెక్టర్ మహమ్మద్ బషీర్, అమీనాబాద్ మాజీ సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలు, కొర్ర మోహన్, గంధం భాస్కర్, గంధం బాలరాజు, అంబాల క్రాంతి, అంబాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా సందేశంతో వరంగల్‌లో 5కె, 10కె వాక్ అండ్ రన్

జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యం

వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 31 (జనంసాక్షి): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం, విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఉదయం వరంగల్ నగరంలో నిర్వహించిన 5కె, 10కె వాక్ అండ్ రన్ కార్యక్రమాన్ని సిటీ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి సీపీ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మట్టెవాడ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగి, అక్కడి నుంచి తిరిగి సీపీ కార్యాలయ ఆవరణకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వివిధ వర్గాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యుత్ సామర్థ్యం పెంపునకు కెపాసిటర్ బ్యాంకులు

రెబ్బెన,అక్టోబర్30(జనంసాక్షి): విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరిచి, వోల్టేజీ స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో రెబ్బెన మండలంలో రెండు 11 కేవీ, 660 కేవీఆర్ లైన్ కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు విద్యుత్ శాఖ ఈ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 33/11 కేవీ నంబాల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ నారాయణపూర్ ఫీడర్‌పై ఒక కెపాసిటర్ బ్యాంకును, 33/11 కేవీ వంకులం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రాంపూర్ ఫీడర్‌పై మరో కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేసి ఛార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఉత్తమ్ జాడే, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఇమ్రాన్, లైన్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విద్యుత్ శాఖ సిబ్బంది సతీష్ పాల్గొన్నారు. కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో విద్యుత్ పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు వోల్టేజీ స్థిరత్వం పెరగనుంది. విద్యుత్ సాంకేతిక నష్టాలు తగ్గడంతో పాటు విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం తగ్గనుంది. తద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ ఏర్పాట్లు దోహదపడనున్నాయి.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

ఖానాపూర్ అక్టోబర్ 31 (జనం సాక్షి) బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ మహాపాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాస్వామ్య రక్షణ ర్యాలీ కార్యక్రమాన్ని ఆయన మాట్లాడారు. ఎన్నికల సంస్కరణలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు నవంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మహా పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చారిత్రాత్మక పాదయాత్రలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేము సైతం అంటూ పాదయాత్రను విజయవంతం చేయాలని రితీష్ రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, జిల్లా కార్యదర్శి మధిర శ్రీనివాస్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ కుమార్ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కుల సత్తయ్య, కౌన్సిలర్ గుమ్ముల ఆనంద్ కుమార్ లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

టేకుమట్ల అక్టోబర్ 31 జనంసాక్షి టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను శనివారం రోజున మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి పలు కీలక నిర్ణయాల ద్వారా దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఆమె ధైర్యసాహసాలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం భారత ఉక్కు మనిషి, భారత దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి, సంస్థానాల విలీనంలో పోషించిన చారిత్రక పాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట గట్టయ్య, బీసీ సెల్ అధ్యక్షులు తోడేటి కుమార్, బండ రఘుత్తం రెడ్డి, వంగ నరేష్, ఎలవేన రాజేందర్ అంబాల రమేష్, వరికల కిష్టారావు బొల్లు సరోత్తమ్ రెడ్డి సర్పంచులు కూర వెంకట్ రాజిరెడ్డి, కుర్రే మల్లయ్య, గునిగంటి రజిని మహేందర్, పొన్నం సాంబయ్య ఉప సర్పంచ్ కొడగాని నవీన్, గీసా రాజనర్సు, మండల నాయకులు, పొన్నమనేని ప్రవీణ్ రావు, కొంరాజు కుమార్, మచ్చగిరి సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వరికోల్‌లో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి

నడి కూడ అక్టోబర్ 31 (జనం సాక్షి) :మండలంలోనివరికోల్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంటరానితనం, కులవివక్ష, సామాజిక అసమానతలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, చట్టపరమైన రక్షణలు, సామాజిక న్యాయం గురించి వివరించారు. కులవివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సమాన హక్కులు, గౌరవంతో జీవించాలని, గ్రామంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడికూడ మండల తహసీల్దార్ రాణి హాజరయ్యారు. ఎంపీడీఓ కార్యాలయ అధికారి శ్రీధర్, హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సీసీ రేణుక, ఆర్ఐ సృజన్, వీఆర్ఓ శ్రీనివాస్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్, ఏఈఓ తదితర అధికారులు పాల్గొని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి మాట్లాడుతూ, కులం, మతం, వర్గం అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో, ఆత్మగౌరవంతో జీవించే సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంటరానితనం, కులవివక్ష వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదారంలో పౌర హక్కుల దినోత్సవం

అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనే లక్ష్యం

తాండూర్, అక్టోబర్ 31(జనం సాక్షి) సమాజంలో అంటరానితనాన్ని, కుల వివక్షతను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు పిలుపునిచ్చారు. తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రతి నెల చివరి తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఉన్న ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టంపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన, సామాజిక న్యాయం, అధికారుల భాగస్వామ్యం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు సుదీర్ఘంగా వివరించారు. అనంతరం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సమాజంలో ఎస్సీ, ఎస్టీలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, ఎక్కడా కూడా వారు వెనుకబాటుకు గురికావద్దని ఆకాంక్షించారు. చట్టాలను, హక్కులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, విద్యే సమాజంలో గొప్ప గౌరవాన్ని తెచ్చిపెడుతుందని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా సభకు విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడికి, రెవెన్యూ, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం పొందాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిలుక రాజనర్సును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, తాండూరు మండల ఆర్. ఐ పద్మజ, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్, నాయకులు జోరీగల రమేష్, ఆసంపల్లి శ్రీనివాస్, సిరికొండ సత్యనారాయణ, బొడ్డు సతీష్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్

దేశ ఐక్యతకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: జీఎం ఎం. శ్రీరమేష్

రెబ్బెన,అక్టోబర్30(జనంసాక్షి): గోలేటి: పరాయి పాలకుల చేతిలో ముక్కలైన దేశాన్ని ఏకం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ధైర్యశాలి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీరమేష్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం గోలేటిలోని జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం ఎం. శ్రీరమేష్, వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమైక్యత, ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి, తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజ్యాంగ రచనలో ప్రాథమిక హక్కుల కమిటీకి అధ్యక్షుడిగా ఆయన వ్యవహరించిన విషయాన్ని గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలను కొనసాగించడం దేశ పౌరులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం జీఎం శ్రీరమేష్ ఉద్యోగులతో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు జూపాక రాజేష్, ఏరియా ఇంజినీర్, ఏరియా అధికారుల సంఘం కార్యదర్శి వీరన్న, డీజీఎం పర్సనల్ దేవరకొండ కిరణ్ బాబు, ఎస్వోటు జీఎం స్వామి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, వివిధ విభాగాల అధిపతులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు

సులభతరంగా మట్టి అనుమతులు: హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

జిల్లాలో సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానంపై శిక్షణ కార్యక్రమం

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) :చిన్న నిర్మాణ, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన గ్రావెల్(మట్టి)ని చట్టబద్ధంగా తీసుకెళ్లడానికి సులభతరమైన ఆన్‌లైన్ అనుమతుల విధానాన్ని జిల్లాలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో నూతనంగా అమలులోకి తీసుకురానున్న సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానంపై తహసీల్దార్లు, సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) సహకారంతో సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానం (ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ఆన్ లైన్ పోర్టల్ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రావెల్(మట్టి) అవసరమైన వారు అనుమతులు పొందడంలో ఇబ్బందులు, ఇతర సమస్యలకు పరిష్కారంగా రూపొందించిన నూతన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా చిన్న పరిమాణంలో గ్రావెల్ (మట్టి)అవసరమైన వారు కూడా సరళమైన విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి, సంబంధిత భూముల వివరాలను ధ్రువీకరించిన అనంతరం అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సీజీజీ ప్రతినిధులు నూతన పోర్టల్ పనితీరు, దరఖాస్తు విధానం, అనుమతుల పరిశీలన, క్షేత్రస్థాయి పర్యవేక్షణ అంశాలపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తహసిల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు నూతన విధానానికి సంబంధించి అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, ఇతర శాఖల అధికారులతో పాటు తహసిల్దార్లు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఘన నివాళులు

నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 31,(జనంసాక్షి) భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వరెడ్డి నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ జీవితం త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తికి ప్రతీక అని, ఆయన ఆదర్శాలు ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి, ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను భారత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు , అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, సోన్ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నిర్మల్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామోజి నరేష్, కూన శశాంక్, మాజీ కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, ఏడిపెల్లి నరేందర్, బీజేపీ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, కందుల హరీష్, గిల్లి విజయ్, ప్రసాద్, ముత్యాల బంటి తదితరులు పాల్గొన్నారు.

ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఐడీఓసీలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థానాలను భారత్ లో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాది వేసిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. అనంతరం అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

బచ్చన్నపేట (జనం సాక్షి):భారత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను బచ్చన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు, పేదరిక నిర్మూలన పథకాలు దేశ ప్రగతికి బాటలు వేశాయని గుర్తుచేశారు. ఆమె ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దులగుట్ట ఛైర్మెన్ ఈదులకంటి వెంకట్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గుర్రపు బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్, టౌన్ అధ్యక్షులు దేవరకొండ రమేష్, సర్పంచులు అల్వాల నర్సింగరావు, నల్ల మల్లయ్య, నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, గౌస్ పాషా, బాల్నే రాజేష్, దాచేపల్లి నర్సింగ్ రావు,మహేందర్ సత్యనారాయణ బద్రి టౌన్ యూత్ అధ్యక్షులు అఖిల మాల, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, సంపూర్ణ, మల్లేష్, మధు, సుధాకర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచలాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్

తాండూర్, అక్టోబర్ 31(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూరు మండలం అచలాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. శనివారం అచలాపూర్ గ్రామంలోని రేషన్ షాప్ నెంబర్ 11 మరియు 12 పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి చేరాలనే ఉద్దేశంతో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు లబ్ధిదారులు ఈ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. భూపాలపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం 16, 28 వార్డులకు చెందిన సుమారు 100 మంది యువకులు బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టకుండా ఢిల్లీ పర్యటనలు, ప్రతిపక్ష విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఎల్‌నినో హెచ్చరికలు ఉన్నా కరువు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోలేదని, గోదావరి జలాలను కాళేశ్వరం ద్వారా తరలించి ఉంటే కరువు తీవ్రత తగ్గేదని, కరువు మండలాల ఎంపిక రాజకీయంగా జరిగిందని ఆరోపించారు. సింగరేణి కార్మికులు, రైతులు, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందన్నారు. అనంతరం నవంబర్ 22న హన్మకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరగనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. పట్టభద్రులు నవంబర్ 6లోగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ రామస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బుగులోని జాతరలో దుకాణ సముదాయ బహిరంగ వేలం

కొబ్బరి కాయలు,లడ్డు పులిహోర ద్వారా రూ.3.96 లక్షలు

రేగొండ, అక్టోబర్ 31 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు ప్రాంతంలో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నవంబర్ 23 నుండి 27 వరకు అత్యంత వైభవంగా జరగనుంది.జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం జాతర ప్రాంగణంలో ఈఓ బిళ్ళ శ్రీనివాస్,దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు, లడ్డు పులిహోర అమ్ముకొనుటకు వేలం పాటలు నిర్వహించారు. లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయ హక్కు రూ. 2,31,000, కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయ హక్కు రూ. 1,65,000 వేలంలో వచ్చాయని ఈ ఓ శ్రీనివాస్ తెలిపారు. రూ. 3,96,000 ఆదాయం సమకూరిందనీ గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ. 93,000 అదనపు ఆదాయం సమకూరిందన్నారు.ఈ కార్యక్రమంలో, జాతర చైర్మన్ రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ గంట గోపాల్, జాతర పురోహితుడు కుమ్మచలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పల్నాటి శ్రీను, రొంటాల రఘుపతి, తిరుపతి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

ఓయూ విద్యార్థి నేత ఎంగల తిరుపతి డిమాండ్

రేగొండ,అక్టోబర్ 31(జనం సాక్షి): గవర్నర్ కోటాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు,ఓయూ, కేయూ విద్యార్థి జేఏసీ నేత, భూపాలపల్లి పద్మశాలి సంఘం నాయకుడు ఎంగల తిరుపతి డిమాండ్ చేశారు.శనివారం రేగొండ మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని,ఎన్ఎస్యూఐ నుండి కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్" గా గుర్తింపు పొందారని, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షులుగా, ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. పార్టీ కోసం అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని, ఆయనకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, 60కి పైగా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల నాయకుడైన డాక్టర్ రామకృష్ణకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇచ్చి, శాసన మండలిలో బహుజనుల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంగల తిరుపతి కోరారు.

ఇందిరా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మహాముత్తారంలో ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

మహా ముత్తారం అక్టోబర్ 31 (జనం సాక్షి) భారత మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను, దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చూపిన చొరవను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు కాటారం డివిజన్ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొండ గొర్ల బాపు ,మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుజాత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

జాటోత్ వంశిరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల రాజయ్య,మహిళా మండల ప్రధాన కార్యదర్శి చిక్కిటి లక్ష్మి,యమన్ పల్లి సర్పంచ్ అట్టెం రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్,సింగంపల్లి,గ్రామ శాఖ అధ్యక్షుడు రంగయ్య, వార్డ్ మెంబర్ అంతర్గం రాజయ్య, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్ మార్కా బాబు, గడ్డం రాజబాబు, జాడి ఓదెలు, జాడి సడవలి,చీడెం బాపు, రాదారపు పోచయ్య, బౌతు బాబు, దమరకుంట తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మంతెన వెంకటేష్, పుట్టల దేవేందర్, గజ్జల నరేష్, రాధారపు మధుసూదన్, మరియు మారుపాక రాజేంద్రప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు 'కమ్యూనిటీ కనెక్ట్'

వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత

ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాకుండా, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడం కూడా పోలీసుల ముఖ్య బాధ్యత. ఈ లక్ష్యంతోనే 'కమ్యూనిటీ కనెక్ట్' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులే ప్రజల వద్దకు వెళ్లి, వారి ఇంటి వద్దనే వివిధ రకాల నేరాలు, మోసాల నివారణపై అవగాహన కల్పిస్తారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, దృష్టి మరల్చి చేసే దొంగతనాలు వంటి నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి అక్రమ రవాణా మరియు విక్రయాల నివారణ, కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పిస్తాం.

నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్ధతులను గుర్తించి, వాటి బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.సాధారణంగా పోలీస్ శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు కొన్ని సందర్భాల్లో అన్ని వర్గాల ప్రజలు హాజరు కాలేకపోతున్నారు. ముఖ్యంగా ఇంటి వద్ద ఉండే మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు ఇతరులకు కూడా నేరాల నివారణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాం. ప్రతి కుటుంబానికి భద్రతకు సంబంధించిన సమాచారం చేరినప్పుడే నేరాల నివారణలో ఆశించిన ఫలితాలు సాధించగలుగుతాం.'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమం ద్వారా ప్రధానంగా ఈ అంశాలపై అవగాహన కల్పిస్తాం అని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

గోవిందరావుపేట అక్టోబర్ 31(జనం సాక్షి) మండల కేంద్రంలో ఇందిరమ్మ వర్ధంతి కార్యక్రమం భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఇందిరా గాంధీ దేశానికి చేసిన అపారమైన సేవలను, ఆమె త్యాగాలను, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పరిపాలనలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు .బ్యాంకుల జాతీయీకరణ ద్వారా బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడం, హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా కృషి చేయడం, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యతనిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు చేపట్టడం ఆమె పాలనలో కీలక ఘట్టాలని గుర్తుచేశారు. 1971 యుద్ధ సమయంలో దేశానికి నాయకత్వం వహించి బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దారితీసిన చారిత్రాత్మక పరిణామాల్లో కీలక పాత్ర పోషించారని అన్నారు. అంతరిక్ష, అణు సాంకేతిక రంగాల్లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటే దిశగా ఆమె పాలనలో కీలక ముందడుగులు పడ్డాయని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనుకడుగు

వేయని ధైర్యం, నిర్ణయాత్మక నాయకత్వం, దేశం పట్ల అంకితభావం ఇందిరా గాంధీకి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఆమె జీవిత ప్రయాణం, దేశం కోసం చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పదవి కోసం కాదు, దేశ చరిత్రలో తనదైన ముద్ర వేయడానికి సాగిన నాయకత్వ ప్రస్థానం ఇందిరా గాంధీది. ఆమె చూపిన ధైర్యం, ప్రజాసేవా స్ఫూర్తి, దేశం పట్ల అంకితభావం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఇందిరమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మీ త్యాగం మరువలేనిది.. మీ సేవలు మరువలేనివి.. భారత చరిత్రలో మీ స్థానం చిరస్మరణీయం! ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, సూరపనేని సాయిబాబు, పులుగుజ్జు వెంకన్న, జంపాల చంద్రశేఖర్, పసర సర్పంచ్ భూక్య సుమలత, స్థానిక సర్పంచ్ లావుడియా జోగా, కాడబోయిన రవి, రామచంద్రపు వెంకటేశ్వర రావు, గొంది కిరణ్, జక్కు రణదీప్, సప్పిడి సతీష్, దాసరి సాహిత్, దార కిరణ్, బుర్రి వీరయ్యా, మొగిలి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

బజార్హత్నూర్ /ఇచ్చోడ అక్టోబర్ 31(జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా లోని ఇచ్చోడ మండలంలో ఏఐటీయూసీ 107 ఆవిర్భావ దినోత్సవం. అక్టోబర్ 31 ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఇచ్చోడ ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి కల్లపల్లి గంగయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్మికులకు కర్షకులకు ఒక వంద ఏడవ ఆయుర్వేద దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మరియు లేబర్ కోర్లు నాలుగు లేబర్ కోర్టులను 44 చట్టాలుగా విభజించి దాని రద్దు చేయడం జరిగింది దాన్ని వెంటనే నాలుకోరులను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి మండల కార్యదర్శి శనివారం రోజు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా స్కీం వర్కర్లు పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనం 26,000 ఇప్పించాలని అమాలి సివిల్ సప్లైలో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ సౌకర్యం మరియు ఈఎస్ఐ సౌకర్యం పిఎఫ్ సౌకర్యం కల్పించాలని మరి దసరా బోనాసు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇప్పించాలని కోరారు. భవనిర్మాణ కార్మికులు 50 సంవత్సరాలు రెండున వారికి 5 పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని మరి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని 10,000 ఇప్పించాలని బకాయిలు. బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు అంగన్వాడీ కార్మికులకు 26 వేల రూపాయలు జీతం ఇప్పించాలని. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇప్పించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని. కార్యక్రమంలో సివిల్ సప్లై ఎమ్మెల్యే కార్మికులు గస్కంటి మహేష్, మెదపట్ల రాజేందర్,మరియు సిపిఐ కార్యదర్శి దుబ్బాక సుభాష్, మరియు మేస్త్రి సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు రేణికుశీట సురేష్,మేస్త్రీలు మహమూద్ నిషార్ కన్, ఫెరోజ్,సలీం. రమతుల్లా,. గణేష్అన్న, మేస్త్రి ములుగు శివకుమార్. మెసేజ్ సంఘ అధ్యక్షులు బోదాసు రవి . మేస్త్రి సంఘం ప్రధాన కార్యదర్శి బుజ్జ రాజ్ కుమార్. వివిధ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

షాట్‌పుట్‌లో ప్రతిభ చాటి

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన సెయింట్ థెరిస్సా విద్యార్థిని ఆశ్రిత

తాండూర్, అక్టోబర్ 31(జనం సాక్షి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి (జోనల్) అథ్లెటిక్స్ క్రీడా పోటీలు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మంచిర్యాల జిల్లా తరపున పాల్గొన్న స్థానిక సెయింట్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థిని డి. ఆశ్రిత అద్భుత ప్రతిభ కనబరిచింది. అండర్-14 గర్ల్స్ విభాగం షాట్‌పుట్ పోటీల్లో ఆమె మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ మాట్లాడుతూ.. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆశ్రిత, నవంబర్ 10వ తేదీన హనుమకొండలో జరగబోయే ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైందని పేర్కొన్నారు. అక్కడ కూడా ఆమె తన అత్యుత్తమ ప్రదర్శనను చాటాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు (పి.ఇ.టి) మాట్లాడుతూ.. విద్యార్థిని జిల్లా తరపున జోనల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకే ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయకేతనం ఎగురవేసి పాఠశాలకు, మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజేతగా నిలిచిన క్రీడాకారిణి డి. ఆశ్రితను పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

పోలీస్ సంస్మరణ దినం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

ఆసిఫాబాద్, అక్టోబర్ 31(జనం సాక్షి) రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని, మనం చేసే ఒక్క యూనిట్ రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ అన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ పాల్గొని రక్తదానం చేస్తున్న యువత, పోలీస్ సిబ్బందిని అభినందించారు. యువతతో పాటు జిల్లా పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది,యువత, విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మీడియా మిత్రులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తంనాలుగు వందల మంది రక్తదానం చేయగా, నాలుగు వందల యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆసిఫాబాద్ , రిమ్స్ ఆదిలాబాద్ ఆసుపత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్సలు, ప్రసవ సమయంలో, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ఎంతో కీలకమని తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ నిర్దిష్ట వ్యవధిలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విలువైన సేవ అందించవచ్చని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటుందని తెలిపారు. రక్తదానం పట్ల యువతలో మరింత అవగాహన పెంపొందించాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే మానవతా దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానంలో భాగస్వాములై ప్రాణదాతలుగా నిలిచిన అందరినీ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,యువత తదితరులు పాల్గొన్నారు.

క్యాతనపల్లి కౌన్సిల్‌లో కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన

రామకృష్ణాపూర్, అక్టోబర్31(జనంసాక్షి): క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 34 అంశాల ఎజెండాతో సాదాసీదాగా సాగింది. జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సమావేశానికి హాజరయ్యారు. ప్రతి వార్డుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించే ప్రతిపాదనకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి పేర్కొన్నారు. కాగా, సమావేశంలో తమను మాట్లాడనివ్వకుండా చైర్‌పర్సన్ అవహేళన చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఇటీవల చేపట్టిన కార్యక్రమాల్లో నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించినందుకే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, దాముఖ శిరీష, గోపతి భాగ్య, పుల్లూరి తిరుమల ఆరోపించారు. అన్ని పార్టీల కౌన్సిలర్లకు సమావేశాల్లో మాట్లాడే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,అక్టోబర్31(జనం సాక్షి): భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో శనివారం భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి,మాజీ అధ్యక్షుడు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల బిక్షపతి, మైస బిక్షపతి,ఏనుగు రవీందర్ రెడ్డి, బండి శ్రీనివాస్,రెంటాల సదయ్య,ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ నగర్‌లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గ్రామ సర్పంచ్ మామిడాల లలిత రాజేశం

తాండూర్, అక్టోబర్ 31(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మామిడాల లలిత రాజేశం, ఉపసర్పంచ్ పాపర్తి సుభాష్ హాజరై, లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామకృష్ణ, నిరంజన్ రావు, కస్తూరి రమేష్, ఎల్దండి కవిత, అభిలా, రౌతు భారతి మరియు గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల

పిల్లల గుర్తింపుపై ఉపాధ్యాయులకు అవగాహన

నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 31,(జనంసాక్షి): ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను తొలిదశలోనే గుర్తించి, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రశాస్త్ యాప్‌పై జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన కార్యక్రమం శనివారం నిర్మల్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు.. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. యాప్ ద్వారా విద్యార్థుల్లోని వివిధ వైకల్య లక్షణాలను గుర్తించడం, వివరాల నమోదు, అవసరమైన సహాయక చర్యలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారు మండల స్థాయిలో అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లకు శిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం, జిల్లా వనరుల ఉపాధ్యాయులు దయానంద్, రాజశేఖర్, సునీల్, నరేష్, వినోద్‌తో పాటు ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

రామకృష్ణాపూర్, అక్టోబర్31(జనంసాక్షి): ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామకృష్ణాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ కార్యాలయంతో పాటు ఆర్కేపీ సీహెచ్‌పీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఇపకాయల లింగయ్య, పట్టణ అధ్యక్షుడు కాదండి సాంబయ్య, ఆర్కేపీ సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. 107 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో కార్మికుల సంక్షేమం కోసం సంఘం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు సాగాలని, భవిష్యత్తులోనూ కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళులు

నిర్మల్ టౌన్, అక్టోబర్ 31,(జనంసాక్షి): భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మల్‌లోని కూచాడి శ్రీహరి రావు క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశ సమగ్రత, అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయాకరణ, రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలతో చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

జాతీయ ఐక్యతే దేశానికి పునాది

అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

క్యాతనపల్లిలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

రామకృష్ణాపూర్, అక్టోబర్31(జనంసాక్షి): జాతీయ ఐక్యతే దేశానికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా 34 అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ జి. ఆరిఫ్ కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం అంశాలపై చర్చించి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. తదనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల స్మరణలోనూ అలసత్వమేనా?

వారోత్సవాల్లో స్టేషన్లలో కానరాని కార్యక్రమాలు! అమరుల త్యాగాలకు విలువేది? వారోత్సవాలపై విమర్శలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన పోలీస్ శాఖే వారి సంస్మరణ కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రోజుకో కార్యక్రమం చేపట్టి ప్రజలకు అమరవీరుల త్యాగాలను గుర్తుచేయాల్సి ఉంటుంది. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు మొక్కుబడిగా సాగగా, మరికొన్ని చోట్ల కనీస కార్యక్రమాలు కూడా నిర్వహించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గణపురం, రేగొండ, మల్హార్, మొగుళ్లపల్లితో పాటు మరికొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించకపోవడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుంచి వారోత్సవాల ముగింపు వరకు ప్రజలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేస్తూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, పోలీసుల సేవలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు బలోపేతం కావడంతో పాటు పోలీస్ అమరవీరుల త్యాగాలు భావితరాలకు తెలియజేసే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని పోలీస్‌స్టేషన్లలో మాత్రమే పరిమిత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలుస్తుండగా, కొన్ని మండలాల్లో మాత్రం ఈ వారోత్సవాల సందడి కనిపించలేదని విమర్శలు వస్తున్నాయి. పదకొండు రోజులపాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించారా? రూపొందిస్తే క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు కాలేదు? కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు ఎవరు నిర్వహించారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అమరులైన పోలీసుల త్యాగాలను కేవలం అక్టోబర్ 21న నివాళులర్పించడంతోనే పరిమితం చేయకుండా, పదకొండు రోజులపాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలను స్మరించుకునే కార్యక్రమాల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలోని కొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి కారణాలేమిటో ఉన్నతాధికారులు పరిశీలించి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

కమలాపూర్, అక్టోబర్ 31(జనం సాక్షి):-హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి అధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌటం కుమారస్వామి మాట్లాడుతూ.. ఇందిరా ఈజ్ ఇండియా,ఇండియా ఈజ్ ఇందిరా అని గతంలో అనేక మంది మేధావులు కొనియాడిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. దేశానికి మరుపురాని సేవలందించిన ఆమె తుపాకీ తూటాలకు బలి కావడం ఎంతో బాధాకరమన్నారు. దేశంలో బ్యాంకు ల జాతీయకరణ తో పాటు ప్రధానిగా విప్లమాత్మక సంస్కరణలు తీసుకువచ్చి పేదలు, దళితులు, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఇందిరాగాంధీ తీసుకువచ్చిన ఫలాలను నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు వారి కుటుంబ నేపథ్యమంతా దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పరితపించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, ఇందిరాగాంధీ ఆశయాలను భవిష్యత్తులో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాలసాని రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామచందర్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం

ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన బీజేపీ నాయకులు

రాయపర్తి,అక్టోబర్ 31 (జనంసాక్షి): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రాయపర్తి మండల కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలువురు ప్రభావశీల వ్యక్తులను కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి సంబంధించి బీజేపీ నాయకులు తమ అభిప్రాయాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థ అని, దాని పనితీరుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రచారంపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాలని,ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు,తాగునీరు తదితర సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బీజేపీ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవణ్,బీజేపీ జిల్లా నాయకుడు రావుల అనిల్,బీజేవైఎం జిల్లా నాయకుడు రాపాక ప్రశాంత్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారె అశోక్,యువమోర్చా నాయకులు బండారి దినేష్, చందు, సిద్ధూ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల దశ నుంచే

చట్టాలపై అవగాహన అవసరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): దేశ బంగారు భవిష్యత్తు నేటి బాలల పరిరక్షణతోనే సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కాటారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పోక్సో నేరాల నివారణ, సైబర్ మోసాల నుండి పిల్లలను కాపాడుకోవడం ప్రథమ కర్తవ్యమని, విద్యార్థులు పాఠశాల దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ ఫోన్ వాడకంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలలో జరిగిన మరో కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల మాట్లాడుతూ ప్రతి బిడ్డ బాల్యం మనందరి బాధ్యతని అన్నారు. గణపురం మోడల్ స్కూల్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో డీఎస్పీ సూర్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిసాన్ మహాసభలను విజయవంతం చేయాలి

పాలకుర్తి, అక్టోబరు 31(జనంసాక్షి) నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబరు 15, 16, 17, 18 తేదీల్లో నిర్వహించే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి మాచెర్ల సారయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, దీంతో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. అటు కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను అన్ని విధాలు నష్టం చేసిందని. అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్ నినో ప్రభావం పడుతోందని, అందుకు వరి పంట సాగు చేయొద్దని అదేశాలివ్వడంతో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.

జాతీయ పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం

4.0లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నడి కూడ అక్టోబర్ 31 (జనం సాక్షి) :నడికూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం 4.0 లో భాగంగా విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మురళి పాల్గొని విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత పొగాకు, గుట్కా, ఖైనీ, సిగరెట్లు, బీడీలు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పొగాకు రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. పాఠశాలలు, విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగం మరియు విక్రయాలను ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మురళి, డాక్టర్ దివ్య, ఎంపీహెచ్ఈఓ రాజ్‌కుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆగిన అభివృద్ధికి మళ్లీ కదలిక.. రోడ్డు పనులకు శ్రీకారం

నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేస్తాం: సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల, అక్టోబర్ 31 (జనం సాక్షి): దేవరుప్పుల గ్రామంలో నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులకు మళ్లీ కదలిక వచ్చింది. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కొత్తవాడ నుంచి గుడిచెరువు వరకు తారు రోడ్డు, అక్కడి నుంచి బోడబండ తండా వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగించి, వర్షాకాలంలో బురద రోడ్ల బాధలు తప్పించడమే లక్ష్యమన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు, బోడబండ తండా వాసులు పాల్గొన్నారు.

ఢిల్లీకి కదిలిన దేవరుప్పుల కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, అక్టోబర్ 31 (జనం సాక్షి): ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ఓట్ బచావో దేశ్ బచావో' ర్యాలీ, నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ బాట పట్టారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు దావేర అనిల్ నేతృత్వంలో నాయకులు బయలుదేరారు. ఈ పర్యటనలో ఇనుముల నాగరాజు, మొటికే చంద్రశేఖర్, కొంగరి ఉమేష్, లొడంగి అశోక్, మాసంపల్లి సాత్విక్, భూమండ్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేశ ఐక్యత అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి) భారతదేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన ధైర్యవంతమైన నాయకురాలు ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఐక్యత అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశంలో తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నుకోబడి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి పేద వర్గాలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, కుసుమ శరత్, రఫీ, డిటి రెడ్డి, మారేపల్లి కట్టయ్య, శంకరాచారి, మారేపల్లి రాజు, పత్తి శీను, కొమ్ముల విష్ణు, అరికెళ్ల సుధాకర్, యుగంధర్, కళ్యాణ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

జానపద నృత్య పోటీల్లో

రాష్ట్ర స్థాయికి ఎంపికైన నైన్ పాక విద్యార్థులు

చిట్యాల, అక్టోబర్ 31(జనం సాక్షి):భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన జానపద నృత్య పోటీల్లో మండలంలోని నైన్‌పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుడు గట్టు రఘు మార్గదర్శకత్వంలో విద్యార్థినులు జానపద నృత్య పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని ప్రథమ స్థానాన్ని సాధించడంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గట్టు రఘుతో పాటు విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత, పల్లవి, ప్రవీణ్ కుమార్, ప్రసాద్, నాగరాజు, సి ఆర్ పి తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ చింత రాజుకు బీఆర్ఎస్ నేతల సన్మానం

దేవరుప్పుల, అక్టోబర్ 31 (జనం సాక్షి): దేవరుప్పుల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చింత రాజును బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలి

పాలకుర్తి, అక్టోబరు 31(జనంసాక్షి) నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జరుపుల బాలూ నాయక్. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ జిల్లా నాయకులు జోగుగోపి కోరారు. శనివారం మండలంలోని పెద్దతండ (బీ) గ్రామం లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు తిరుపతితో కలిసి వారు మాట్లాడారు. త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు తమ ఓటు హక్కుతోనే ప్రభుత్వానికి సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నాయక్, జలగం నాగరాజు, సామ్లా, రఘు, తారీ పాల్గొన్నారు.

విద్యార్థులకు నల్ల నరసింహులు పోరాట చరిత్ర పరిచయం!

ప్రతి పాఠశాలకు చిత్రపటం అందజేత.

నల్ల అరుణ, ఏల సుందర్ వినూత్న కార్యక్రమం

దేవరుప్పుల, అక్టోబర్ 31 (జనం సాక్షి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు చరిత్రను భావితరాలకు పరిచయం చేయడమే లక్ష్యంగా ఆయన కుమార్తె నల్ల అరుణ, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కడవెండి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చిత్రపటాన్ని అందజేశారు. మూడుసార్లు ఉరిశిక్షలను ఎదుర్కొన్న నల్ల నరసింహులు పోరాట చరిత్ర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ఎన్ రాజు, ఇన్‌చార్జి హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు మోహన్, వెంకటేశ్వర్లు, మంజుల, తులసి, మాధవి, ప్రణీత, సురేష్, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

నల్లబెల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శనివారం ప్రారంభించారు. మండల ఎమ్మెల్సీ కన్వీనర్ బత్తిని కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా... రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును పొందేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం పోరాడేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలు మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై పోరాడే బీజేపీ బలపరిచిన అభ్యర్థికి పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సహకారం అందిస్తారని తెలిపారు. పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నల్లబెల్లి కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్, ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్, కోశాధికారి మురికి మనోహర్, మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వల్లే పర్వతాలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బానోత్ వీరన్న, ఎస్టీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా సుమన్, నాయకులు కక్కెర్ల సమ్మయ్య, సురేష్, కొండ్లె రమేష్, కడియాల విజయ్, ఈర్ల రవి, భూమా నరేష్, బొల్ల రాజశేఖర్, కొనుకటి సుధాకర్, మధుకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

5వ బెటాలియన్‌లో ఘనంగా ఏక్తా దివస్ వేడుకలు

గోవిందరావుపేట: అక్టోబర్ 31 (జనం సాక్షి) జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని 5వ బెటాలియన్ టీజీఎస్పీ, చల్వాయిలో ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు.బెటాలియన్ కమాండెంట్ సి.వి. లక్ష్మీకాంత రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, భద్రతను కాపాడటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతా భావాన్ని కలిగి ఉండాలని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా దేశ ఐక్యతకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.అలాగే, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ. తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కమాండెంట్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ,ఇటువంటి పోటీలు వారిలో దేశభక్తి, సామాజిక బాధ్యత. సృజనాత్మక ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సహాయ కమాండెంట్ అరుణ్ రాజ్ కుమార్, ధర్మారావు, ఆర్ఐలు భాస్కర్, సాయిబాబు, వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం

కుబీర్ తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఏక్తా దివస్

కుబీర్, అక్టోబర్ 31, (జనంసాక్షి): భారతదేశ ఐక్యత, సమగ్రతకు విశేష కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం కుబీర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఏక్తా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలోని సంస్థానాలను ఏకం చేసి సమైక్య భారత నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

నల్లబెల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి): భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీక, ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని,సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వందలాది సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి పటిష్ట పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. నిజాం పాలనకు ముగింపు పలికి, రజాకార్ల అరాచకాలను అణచివేసి తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ తొలి హోంమంత్రిగా, ఉపప్రధానిగా భారతదేశ ఐక్యత, సమగ్రత, సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పటేల్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు, దేశభక్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, కోశాధికారి మురికి మనోహర్, మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వల్లే పర్వతాలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బానోత్ వీరన్న, ఎస్టీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా సుమన్, మండల నాయకులు కక్కెర్ల సమ్మయ్య, సురేష్, కొండ్లె రమేష్, కడియాల విజయ్, ఈర్ల రవి, భూమా నరేష్, బొల్ల రాజశేఖర్, కొనుకటి సుధాకర్, మధుకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వాలపల్లిలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన

మల్హర్, అక్టోబర్ 31(జనంసాక్షి) అడ్వాలపల్లి గ్రామంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు తాడిచర్ల శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అజ్మీరా సారక్క అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత మరియు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బ్యాంకులో సేవింగ్స్ ఖాతాలను ప్రారంభించి, పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. బ్యాంకులో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాంకు ద్వారా క్రాప్ లోన్లు, వ్యవసాయ రుణాలు, తనఖా రుణాలు గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు వంటి వివిధ రకాల రుణ సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా క్రెడిట్ స్కోర్ మెరుగుపడుతుందని, భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి బీమా పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. అర్హతలు, పథకాల నిబంధనలకు అనుగుణంగా బీమా ప్రయోజనాలను పొందవచ్చని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఓటీపీ బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. ఖాతాదారుల విలువైన వస్తువుల భద్రత కోసం బ్యాంకులో లాకర్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకొని, పొదుపు అలవాటును పెంపొందించుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలని గ్రామ ప్రజలకు సూచించారు.

మండల సర్వసభ్య సమావేశం

కాసిపేట అక్టోబర్ 31 (జనం సాక్షి) కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో, శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. నిరటి రాజేశ్వరి మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ముఖ్యమైన చర్చలు తీర్మానాలు చేశారు.సమావేశంలో ముందుగా నిర్ణయించిన ఎజెండా ప్రకారం పలు కీలక ప్రజా సమస్యల పై సుదీర్ఘంగా సమీక్షించి, ఆదేశాలను జారీ చేశారు: భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు అంగన్‌వాడీ కేంద్రాలు మరియు గ్రామ సమైక్య సంఘం భవనాల పనులను యుద్ధప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఏపీఎల్‌బీ అధికారులను మరియు సర్పంచులను ఆదేశించారు .జలసిరి నీటి సంరక్షణ మండలంలో భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన నీటి సంరక్షణ పనుల పురోగతిని సమీక్షించారు. వర్షపు నీటిని నిల్వ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .మౌలిక సదుపాయాల అభివృద్ధి వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.పారిశుధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరించి, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, స్వచ్ఛ భారత్ మిషన్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఆర్థిక నిధుల వినియోగం 16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో అవసరమైన పనులకు మాత్రమే వినియోగించాలని, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం గ్రామాల్లో ప్రధాన సమస్యలుగా మారిన వీధి కుక్కల నియంత్రణకు ఏ బి సి సెంటర్ల ద్వారా చర్యలు చేపట్టాలని, అలాగే కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని వీధి దీపాల నిర్వహణను సక్రమంగా చూడాలని ఆదేశించారు.మరియు ప్లాస్టిక్ నిషేధించాలని తీర్మాన చేశారు, చేయూత పెన్షన్లు వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత, కల్లుగీత కార్మికుల మొత్తం596 ఆన్లైన్ చేశామని తెలిపారు.ఇట్టి సమావేశము లో ఆత్మ చైర్మెన్ రౌతు సత్యయ్య,సింగల్ విండో చైర్మన్ శంకర్ గౌడ్,సమస్త సర్పంచులు ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ , డిప్యూటీ తాసిల్దార్ అంజయ్య,ఎంపీ ఓ షేక్ సఫ్దర్ అలీ, మండల విద్యాధికారి ముక్తావరం వెంకటేశ్వర స్వామి, మిషన్ భగీరథ ఏఈ వినయ్, , పి ఆర్ ఏ ఈ జగన్, వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ ,ఇరిగేషన్ ఏఈ అశోక్ , కవిత , ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, ఏపీఓ నవీనకుమార్, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం -అరాచక వాదాన్ని అంతం చేద్దాం

తొర్రూరు అక్టోబర్ 31 (జనం సాక్షి): తొర్రూరు మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ఆద్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పై ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ బీజేపీ చేపట్టిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం-అరాచక వాదాన్ని అంతం చేద్దాం అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలువురు ప్రభావశీల వ్యక్తులను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజాస్వామ్య వ్యవస్థ లపై కాంగ్రెస్ మరియు వివిధ సంస్థలు చేస్తున్న దుష్ప్రచారంపై వాస్తవాలు తెలియజేస్తూ అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన పటిష్టమైన భద్రత కలిగిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా పేరు ప్రఖ్యాతులు పొందిన భారత ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు ఇతర ప్రతిపక్షాలు కొంత మంది విధేశీ నిధులతో నడిచే సంస్థలతో చేతులు కలిపి అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తూ భారత సార్వభౌమాధికారాన్ని ధిక్కరించే విధంగా వ్యవహరిస్తూ డిల్లీ వీధుల్లో అరాచకానికి పాల్పడుతూ అల్లర్లు రేపుతూ ప్రజల్లో అశాంతిని, భయాన్ని రేకేత్తించి ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని గద్దె దించాలని కుట్రలకు పాల్పడుతున్నారు అని తెలిపారు. సాక్షాత్తు సుప్రీం కోర్టు వరకూ ర్యాలీ చేపట్టి ప్రజాస్వామ్య వ్యవస్థ లను బ్లాక్ మేయిల్ చేయడానికి కుయుక్తులు పన్నడం దుర్మార్గమైన చర్య అని ,అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతటి నీచానికైనా తెగబడిపోతుందని తెలిపారు.రాష్ట్రంలో ఎల్ నీనో ప్రభావం వల్ల సాగు నీరు, త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజలకు భరోసా కల్పించాల్సిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి డిల్లీ వీధుల్లో అరాచకానికి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు.ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ అనేక కార్యక్రమాలు బీజేపీ చేపట్టింది అని తెలిపారు.కాంగ్రెస్,సహా విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా, విధేశీ నిధులతో నడిచే సంస్థలతో చేతులు కలిపి ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలు గమనిస్తున్నారు అని, వాస్తవాలు, నిజానిజాలు తెలసుకుని ధేశ సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడల శేఖర్, గుండా సురేష్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కిన్నెర వెంకన్న, వార్డు సభ్యులు పురాణపు బూబా మహేష్,మండల కార్యదర్శి తాడిశెట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్ ఆత్మకూరులో
"పొగాకు రహిత సమాజం"పై అవగాహన సదస్సు, ర్యాలీ

ఆత్మకూరు, అక్టోబర్ 31 (జనం సాక్షి): స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల దుష్ఫలితాలపై శనివారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ సిగరెట్, బీడీ, గుట్కా, ఇ-సిగరెట్ల వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండెజబ్బులు వస్తాయని, చిన్న వయస్సులోనే పొగాకు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పొగాకు వ్యతిరేక నినాదాల ప్లకార్డులతో ఆత్మకూరు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల పరిసరాల 100 గజాల పరిధిలో పొగాకు అమ్మకాలు చట్టరీత్యా నేరమని, తమ బడిని 'పొగాకు రహిత విద్యాసంస్థ'గా కొనసాగిస్తామని హెచ్.ఎమ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పొగాకు వాడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి, డాక్టర్ స్పందన, ఉపాధ్యాయులు రాజు, సిహెచ్ఓ ఖలీమ్ జునైద్, సూపర్ వైజర్ రమేష్, ఉపాధ్యాయ బృందం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

బచ్చన్నపేట ఎస్ ఐ ఎ. శ్రీకాంత్

బచ్చన్నపేటఅక్టోబర్ 31 (జనం సాక్షి):రైతుల పశువులను దొంగతనం చేస్తూ తీవ్ర ఆర్థిక నష్టం కలిగిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు బచ్చన్నపేట ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 25వ తేదీ అర్ధరాత్రి కొన్నె గ్రామంలో పశువుల దొంగతనానికి పాల్పడిన నిందితులు, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బచ్చన్నపేట పోలీసులు, తిరిగి పశువుల దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చిన నిందితులను వాహన తనిఖీల సమయంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నామని వారి వద్ద నుంచి పశు వుల దొంగతనాలకు ఉపయోగిస్తున్న బొలెరో వాహనంతో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.అరెస్టయిన నిందితులు మహమ్మద్ సాదిక్ ఖురేషీ. మహమ్మద్ అబ్దుల్లా. మహమ్మద్ షేక్ రెహాన్. మహమ్మద్ వాజిద్ ఖురేషీ. వీరంతా హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రాంతానికి చెందినవారు. వీరు గతంలో నర్మెట్ట, బచ్చన్నపేట. సిద్దిపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పశువుల దొంగతనాలు, అక్రమ రవాణాకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు విచారణలో తేలిందని నిందితులు గ్రామీణ ప్రాంతాల్లో పశువులను లక్ష్యంగా చేసుకుని దొంగతనం చేసి, వాటిని కబేళాలకు విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును జల్సాలకు ఖర్చు చేసేవారని ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. పోలీసులు రైతులకు విజ్ఞప్తి చేస్తూ, తమ పశువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో పశువుల కొట్టాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసు ఛేదనలో నర్మెట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్. ప్రత్యేక చొరవ తీసుకుని నిందితులను గుర్తించడంలో కీలకంగా కృషి చేశారు. కేసును ఛేదించిన బచ్చన్నపేట ఎస్ఐని పోలీస్ సిబ్బందిని ఏసీపీ జంగాం భీమశర్మ. డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్ ప్రత్యేకంగా అభినందించారు

సీఎం సహాయ నిధి చెక్కు
అందజేసిన గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు

మహాముత్తారం అక్టోబర్ 31(జనం సాక్షి) సీఎం సహాయ నీది చెక్కును అందజేశారు. శనివారం మండల కేంద్రానికి చెందిన ఏనుగు శ్రీవాణికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 12,500. చెక్కును గ్రామ సర్పంచ్ మరియు కాటారం సబ్ డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండగోర్ల బాపు సంబంధిత లబ్ధిదారునికి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.పేదలకు అండగా నిలుస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్ వార్డు మెంబర్ కొండ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలి

గ్రామ అభివృద్ధి ప్రదాత:- తోట నాగరాజు

ధర్మసాగర్ అక్టోబర్ 31 (జనం సాక్షి) మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారి ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామం లో ఈ రోజు తూర్పు వాడ స్మశాన వాటిక నందు మినీ వాటర్ ట్యాంక్ కు ముగ్గు పోసి కొబ్బరి కాయ కొట్టి పని నీ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తోట నాగరాజు ఉప సర్పంచ్ కనకం ప్రవీణ్ వార్డు సభ్యులు తోట వినేష్ ఆకారపు మహేష్,పుంద్రు లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలకోటి సాంబయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి రాజేశ్వర్ రెడ్డి, తూర్పు వాడ సంఘ అధ్యక్షులు పుంద్రు రాజి రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు జిట్ట కుమార్ మరియు కుల సంఘ పెద్దలు ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

కమలాపూర్‌లో ఇందిరా గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

కమలాపూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి):-హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి అధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌటం కుమారస్వామి మాట్లాడుతూ.. ఇందిరా ఈజ్ ఇండియా,ఇండియా ఈజ్ ఇందిరా అని గతంలో అనేక మంది మేధావులు కొనియాడిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. దేశానికి మరుపురాని సేవలందించిన ఆమె తుపాకీ తూటాలకు బలి కావడం ఎంతో బాధాకరమన్నారు. దేశంలో బ్యాంకు ల జాతీయకరణతో పాటు ప్రధానిగా విప్లమాత్మక సంస్కరణలు తీసుకువచ్చి పేదలు, దళితులు, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఇందిరాగాంధీ తీసుకువచ్చిన ఫలాలను నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు వారి కుటుంబ నేపథ్యమంతా దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పరితపించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, ఇందిరాగాంధీ ఆశయాలను భవిష్యత్తులో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాలసాని రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామచందర్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

బెల్లంపల్లి, అక్టోబర్ 31, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారత రత్న ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారని, పేదల అభ్యున్నతి కోసం పరితపించిన నాయకురాలు అన్నారు. గరీబీ హటావో నినాదంతో బ్యాంకులను జాతీయం చేసి సామాన్యులకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. గరిష్ట భూ పరిమితి (సీలింగ్) చట్టం తెచ్చి పేదలకు భూ పంపిణీ చేసిన గొప్ప మహనీయురాలు అని ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లారపు చినరాజం, ఎండీ అబ్బల్, జమ్మికుంట విజయ్, చింతల వసంత, దామెర శ్రీనివాస్, కన్నూరి వెంకటేష్, దెబ్బేటి రమేష్, గుజ్జ రవి, దేవసాని ఆనంద్, ఎండీ వాజీద్, పరమేష్, ఖలీల్, అజిమోద్దీన్, ఎల్తూరి శంకర్, కుంభాల రాజేష్, చిట్యాల మధు, సూరం భానేష్, ఎస్కే యునుస్, దాసరి రాజలింగు, ఆరకొండ మొండి, గడ్డల కుమార్, ఎలుక ఆకాష్, కాంపెల్లి సతీష్, కదీర్ బేగ్, సబ్బనీ రాజానర్సు, కేశవులు, రామిళ్ల ప్రదీప్, పాముల రాజలింగు, చుంచుల వెంకటేష్, పాల్గొన్నారు.

బాలల రక్షణే లక్ష్యం: జిల్లా న్యాయ మూర్తి అనూష

విద్యార్థులకు న్యాయ అవగాహన పాఠశాలల్లో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'

పోక్సో చట్టం, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన

కెరమెరి అక్టోబర్ 31 (జనంసాక్షి) బాలలపై జరిగే నేరాలను అరికట్టి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో న్యాయ అవగాహన ఏర్పాటు చేశారు.లీగల్ లిటరసీ క్యాంప్స్‌లో భాగంగా 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' పేరుతో జోడేఘాట్ పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ కెరమెరి, ఆశ్రమ పాఠశాల మోడిలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయమూర్తి అనూష మాట్లాడుతూ పోక్సో చట్టం--2012 గురించి విద్యార్థులకు వివరించారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులు, ఇతర నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనలు, నేరాలకు విధించే శిక్షలు, బాలల హక్కులు, బాధితులు పొందగలిగే న్యాయ సహాయం గురించి వివరించారు... ప్రతి విద్యార్థి తన హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మంచి స్పర్శ--చెడు స్పర్శ మధ్య తేడాను వివరించి, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులకు భంగం కలిగించే చర్యలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఎస్పై కె. రాజు మాట్లాడుతూ.. బాలలపై జరిగే నేరాల నియంత్రణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, చట్టాలను గౌరవించాలని సూచించారు. తమకు లేదా తోటి విద్యార్థులకు ఏదైనా

వేధింపులు, ఇబ్బందులు ఎదురైతే వాటిని దాచిపెట్టకుండా పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. నేరాలపై ఫిర్యాదు చేసినప్పుడు చట్టపరంగా న్యాయం పొందే విధానాలను వివరించారు. బాలల రక్షణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం, వారిలో చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా బాలల హక్కులను కాపాడవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, పోక్సో చట్టం, న్యాయ సహాయంపై అవగా,హన పెంపొందించేందుకు దోహదపడ్డాయి.ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్, జోడేఘాట్ సర్పంచ్ ఆత్రం ధర్ము,తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

బెల్లంపల్లి, అక్టోబర్ 31, (జనంసాక్షి) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్య వైశ్య భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసీపీ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం అనేది మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనోక్, బెల్లంపల్లి వన్‌టౌన్, టూటౌన్, తాళ్లగురిజాల, నెన్నెల ఎస్ఐలు, వార్డు కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పట్టణ ప్రజలు, యువకులు, నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా నిలవండి: మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31 జనం సాక్షి పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీసీపీ శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...పోలీసు అమరవీరులు ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజల ధన, మాన,ప్రాణాల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు.వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించినట్లే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరమని, ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే ప్రాణదానంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పోలీసు సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని డీసీపీ పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.పోలీసు శాఖతో సమన్వయంతో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ రెడ్డి, మహేందర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ డీసీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ఎస్ఐలు, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జై భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిహెచ్ మహేందర్, సీనియర్ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఎవి రావు, లయన్ డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన వెంకట్రావుపల్లి గ్రామస్తులు

రూ.1,27,620 ఆర్థిక సహాయం అందజేత

కుటుంబ సభ్యులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ పంపిణీ

టేకుమట్ల అక్టోబర్ 31 జనంసాక్షి భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కసరవెన కుమార్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామస్తులందరూ అండగా నిలిచారు. ఈ క్రమంలో గ్రామస్తులందరూ కలిసి 'మన గ్రామం' వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ.1,27,620 విరాళాలను సేకరించారు.సేకరించిన మొత్తాన్ని కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసాగా ఉండేలా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, అందుకు సంబంధించిన బాండ్‌ను గ్రామస్తుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తుల ఐక్యత, మానవత్వం పలువురి ప్రశంసలు అందుకుంది. మృతుడి కుటుంబానికి గ్రామమంతా అండగా నిలవడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

దేశ సమగ్రతకు ఇందిర చేసిన కృషి చిరస్మరణీయం

మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్

చిట్యాల, అక్టోబర్ 31 (జనం సాక్షి): భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సార్వభౌమాధికారం, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనం వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుని భారతదేశ ఖ్యాతిని ప్రపంచ పటంలో సమున్నతంగా నిలిపారని గుర్తుచేశారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే నిజమైన నివాళి అని, ఆమె చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆమె బాటలోనే పయనిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి, కట్కూరి పద్మ నరేందర్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దన నాగరాజు, వార్డు సభ్యులు శనిగరపు మొగిలి, తీగల నాగరాజు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంపెల్లి కిషన్, కొర్రి మైసయ్య, పింగిలి సతీష్ రెడ్డి, చిలుముల రాజమొగిలి, బుర్ర మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి సాయికృష్ణ, సర్వ శరత్ కుమార్, పన్నాల శశి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో ప్రొఫెసర్‌గా ఎదిగిన లక్ష్మణ్ నాయక్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ

మహబూబాబాద్, అక్టోబర్ 31 (జనం సాక్షి): కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాలుగో తరగతితోనే చదువు ఆగిపోయినా, పట్టుదలతో తిరిగి విద్యను కొనసాగించి పీహెచ్‌డీ సాధించి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగానని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబాబాద్ ప్రిన్సిపాల్ బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శనివారం మహబూబాబాద్‌లోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రాంగణంలో ప్రిన్సిపాల్ బానోతు లక్ష్మణ్ నాయక్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన తన విద్యాభ్యాసం, ఉద్యోగ ప్రస్థానం, అనుభవాలను గుర్తుచేసుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాలుగో తరగతి తర్వాత చదువుకు దూరమయ్యానని, అయితే తన అన్నదమ్ములు, తండావాసులు చదువుకుంటున్న తీరు చూసి తిరిగి చదువుకోవాలనే ఆసక్తి పెరిగిందని తెలిపారు. ఎన్నో కష్టాలను అధిగమించి ప్రైవేట్‌గా పదో తరగతి పూర్తి చేసి, మహబూబాబాద్‌లో ఇంటర్మీడియట్, హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. అనంతరం తెలుగు సాహిత్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించినట్లు తెలిపారు. 1997లో ఆర్మూర్‌లో తొలి ఉద్యోగ నియామకం పొందుతూ ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించానని, 1998లో జూనియర్ లెక్చరర్‌గా సిరిసిల్ల, నెక్కొండ ప్రాంతాల్లో విధులు నిర్వహించానని తెలిపారు. 2006లో ములుగులో డిగ్రీ లెక్చరర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు గుర్తుచేశారు. అనంతరం 2022లో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించానని, విద్యారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 2023లో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నానని తెలిపారు. 2024లో మహబూబాబాద్‌లోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించి విద్యాసేవలను కొనసాగించినట్లు వివరించారు. తన ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. తన ఎదుగుదలకు సహకరించిన ఉన్నతాధికారులు, సహచర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యారంగంపై ఆసక్తి, సమాజానికి సేవ చేయాలనే తపన కొనసాగుతాయని, నాలుగో తరగతితో ఆగిపోయిన చదువును తిరిగి ప్రారంభించి పీహెచ్‌డీ సాధించి, ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగిన ప్రొఫెసర్ బానోతు లక్ష్మణ్ నాయక్ జీవన ప్రస్థానం విద్యార్థులకు, ముఖ్యంగా చదువును మధ్యలో నిలిపివేసిన వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఇక్బాల్ సేవలు ఎనలేనివి: ఎంపీడీవో బద్రు

ఘనంగా మొహమ్మద్ ఇక్బాల్ ఉద్యోగ విరమణ సన్మానం

మంగపేట అక్టోబర్ 31(జనంసాక్షి) మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు శ్రీ మొహమ్మద్ ఇక్బాల్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ బద్రు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ మహోత్సవంలో గోవిందరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిలువేరు వరుణ్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బానోత్ బద్రు మాట్లాడుతూ.. మొహమ్మద్ ఇక్బాల్ మంగపేటలో కేవలం ఆరు నెలలు మాత్రమే పని చేసినప్పటికీ, తన మృదుస్వభావంతో, సహనశీలిగా అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన సేవలు మరువలేనివని, అలాంటి వ్యక్తి ఉద్యోగ విరమణ పొంది వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు బి. శ్రీనివాస్, జిల్లా ప్రజాపరిషత్ పర్యవేక్షకులు టి. రాజేందర్, సంఘం గౌరవ సలహాదారు నాగేశ్వరరావు, సంఘం కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారి జి. మహేందర్, మండల ప్రజాపరిషత్ పర్యవేక్షకులు లక్ష్మాచార్యులు, ఎంపీడీవో సిబ్బంది భిక్షపతి, శశికుమార్, పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ రామ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

ఏటూరునాగారం, అక్టోబర్ 31(జనంసాక్షి). స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు శనివారం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని పురస్కరించుకొని " జాతీయ ఐక్యత దినోత్సవం " నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మరియు అధ్యాపక బృందం పటేల్ చిత్రపటానికి పూలమాల ధారణ చేసి నివాళులు అర్పించి సభను ప్రారంభించి మాట్లాడుతూ, వల్లభాయ్ పటేల్ గొప్ప ధైర్యశాలి అని ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ, భారత స్వతంత్ర సమయంలో 560 కి పైగా ఉన్న సంస్థానాలను ఏకం చేయడంలో పటేల్ కృషి, ఆయన చూపిన తెగువ మరియు రాజనీతి అనన్య సామాన్యమని, విద్యార్థులందరూ వారు చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి, ఫాతిమా, సంపత్, భాస్కర్, రమేష్, శ్రీధర్, జీవ వేణి, భారతి, శ్రీకాంత్, శేఖర్, ప్రశాంతి, మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవంగర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

పెద్దవంగర అక్టోబర్ 31(జనం సాక్షి)పెద్దవంగర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.పెద్దవంగర మండలంలోని వ్యవసాయ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల ఇబ్బందులను గుర్తించి, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో మండల గిర్దవర్ కి వినతి పత్రం అందజేశారు. పెద్దవంగర మండలంలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే అనేక కుటుంబాలకు పంటల సాగు ప్రధాన జీవనాధారం. రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేసి, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగునీటి కోసం ఖర్చులు భరిస్తూ పంటలను సాగు చేస్తున్నారు. అయితే వర్షాలు సకాలంలో కురవకపోవడం, సాగునీటి లభ్యతలో ఇబ్బందులు ఎదురవడం వంటి పరిస్థితులు ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

పంటలు ఆశించిన స్థాయిలో పండకపోతే రైతుల ఆదాయం తగ్గిపోతుంది. మరోవైపు పెట్టుబడుల భారం పెరిగి కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇతర అవసరాలను తీర్చుకోవడం కష్టమవుతుంది. అందువల్ల రైతుల సమస్యలను కేవలం వ్యవసాయ సమస్యలుగా కాకుండా, గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన సమస్యలుగా ప్రభుత్వం పరిగణించాలి.

కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి!

పెద్దవంగర మండలంలోని ప్రతి గ్రామంలో వ్యవసాయ పరిస్థితులను అధికారులు పరిశీలించాలి. వర్షపాతం వివరాలు, పంటల సాగు విస్తీర్ణం, నేలలో తేమ, సాగునీటి లభ్యత, పంటల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న నష్టాలను సమగ్రంగా అంచనా వేయాలి. క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా కరువు పరిస్థితులు ఉన్నట్లు నిర్ధారణ అయితే, నిబంధనల ప్రకారం పెద్దవంగర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులకు సకాలంలో సహాయం అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

మా ప్రధాన డిమాండ్లు

1.పెద్దవంగర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.
2.మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించాలి.
3.పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేసి, అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలి.
4.సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.
5.రైతులకు అవసరమైన వ్యవసాయ సహాయం, పంటల రక్షణకు సంబంధించిన సదుపాయాలు కల్పించాలి.
6.అర్హులైన రైతులకు పంటల బీమా, ప్రభుత్వ సహాయ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలి.
7.రైతుల సమస్యలపై అధికారులు గ్రామస్థాయిలో సమీక్షలు నిర్వహించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.
8.రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తగిన ఉపశమన చర్యలు తీసుకోవాలి.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న,మండల నాయకులు శ్రీరాం సుధీర్, విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి,సల్లండి సుధాకర్,రసాల సమ్మయ్య,చింతల భాస్కర్,సర్పంచ్లు కుందూరు వెంకన్న,దంతలపల్లి పరశురాములు,గుగులోతు పటేల్ నాయక్,ఫాక్స్ డైరెక్టర్ అనపురం రవి,యండి శరీబుద్దీన్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరుట్ల వెంకట్ రెడ్డి,పోలేపాక కృష్ణమూర్తి,రెడ్డబోయిన గంగాధర్, వల్లపు యాకయ్య,పులిగిల్ల కుమారస్వామి,బానోతు శ్రీను,మోగులగాని హరీష్, వల్లపు పరమేష్,పులిగిల్ల పూర్ణచందర్,మాజీ సర్పంచ్లు ధారావత్ దేవేందర్,దంతలపల్లి సాయిలు,నూనావత్ బాలు,ధారావత్ రమేష్,పాడిశెట్టి సమ్మయ్య,మేకల శ్రీను, శ్రీరాం రాము, నానబల సొమ్మల్లు, బొమ్మెరబోయిన కొమురయ్య, యండి ఇమామ్, ఈదురు వెంకన్న,మల్లేష్, సొమ్లు నాయక్,నారాయణ,మేలపాక యాకాబిక్షమ్,నాయకులు కూకట్ల యాకన్న,మైలపాక అనిల్, బొల్లు సతీష్,నిమ్మల కార్తీక్, శ్రీరాం నవీన్,అనుదీప్, యాకంబ్రం, శోభన్,విక్రమ్,భారత్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

హాజరైన అధికారులు సర్పంచులు

భీమిని అక్టోబర్ 31 జనం సాక్షి భీమిని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు మరియు సర్పంచులు హాజరయ్యారు ప్రతి 45 రోజులకు ఒకసారి సమావేశాన్ని నిర్వహించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలు చదివి వినిపించడంతోపాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాల పైన అన్ని శాఖల మండల స్థాయి అధికారులు వివరించడంతో పాటు ఆయా గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారం గురించి వివరించారు. మంజూరిలో ఉన్న అన్ని రకాల పనులను ఖచ్చితంగా సకాలంలో పూర్తి చెయ్యాలని తెలియజేయడం జరిగింది. పలువురు సర్పంచులు తమ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్తు త్రాగునీరు తదితర అంశాలపై సర్పంచులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారు.

సమావేశానంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశంలో తహసిల్దార్ బిక్కర్నదాస్ సర్పంచ్లు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

ఉక్కుమనిషి చిత్రపటానికి ఘనంగా నివాళులు

ఏటూరునాగారం, అక్టోబర్ 31(జనంసాక్షి). భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని ఎటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన సేవలను, దేశంలోని సంస్థానాల విలీనంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఆయన చూపిన నాయకత్వం, దూరదృష్టి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రతాప్, ఏఓ అనిల్, ఓఎం శ్రీనివాస్‌తో పాటు ఐటీడీఏలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే..!

మానుకోట జిల్లా ఖజానా శాఖ అధికారి(డిటిఓ)షరీఫ్ బాబా

గూడూరు,అక్టోబర్31(జనంసాక్షి): ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని,ఎన్నో సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా ఖజానా శాఖ అధికారి(డిటి ఓ)షరీఫ్ బాబా పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో గూడూరు సబ్ ట్రెజరర్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టి పదవి విరమణ పొందుతున్న బోల్లేపల్లి నాగేశ్వర్ రావు -హేమలత దంపతుల పదవి విరమణ గూడూరు సబ్ ట్రెజరరీ అధికారి ఎండీ రఫీ అధ్యక్ష తన ఆర్యవైశ్య భవనంలో పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా షరీఫ్ బాబా హాజరై మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని, ఉద్యోగులు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ అనుభవాలను సమాజానికి, యువతకు మార్గదర్శకంగా అందించాలని ఆకాంక్షించారు.ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలు, అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో, పూలమాలలతో, బొకేలతో, ఘనంగా ఘనంగా సత్కారించినారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, గంగారాం ఎంఈఓ విష్ణు వర్ధన్, పెన్షనర్ల సంఘం గూడూరు మండల అధ్యక్షులు రావుల సత్యనారాయణ, పి ఆర్‌టియు మండల అధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, సోనాబోయిన రవిచంద్ర, డిటిఎఫ్ మండల అధ్యక్షులు బోడ దుఫ్ సింగ్, గజ్జి మల్లేశం,టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు అంగోత్ ధర్మ నాయక్,మండల బాధ్యులు రవి, వివిధ సంఘాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు

మంత్రి సీతక్కకు ఎల్లప్పుడు రుణపడి ఉంటాం

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు

మంగపేట,అక్టోబర్ 31(జనంసాక్షి) మండలంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ కూడలి వద్ద నిర్మించనున్న హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామానికి మంజూరైన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేసే ప్రజానాయకురాలు మంత్రి సీతక్క అని కొనియాడారు. బీసీ కాలనీలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి ఆలయ నిర్మాణానికి సహకరించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. గుడి అయినా.. బడి అయినా ప్రజలకు అవసరమైన చోట నిర్మించాలన్నదే మంత్రి సీతక్క ఆలోచనా విధానమని వారు అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తయితే బీసీ కాలనీ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, హనుమాన్ గుడి చైర్మన్ చిటమట రాజశేఖర్, బొంబోతుల మురళి, యగ్గడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

గూడూరు మెజార్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్

గూడూరు,అక్టోబర్31(జనంసాక్షి): ఇందిరాగాంధీ ఆశయాలను సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని గూడూరు మెజార్ సర్పంచ్ వాంకు డోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి,పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆమె ఆశయాలు, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, ఎండీ రసూల్, రూపురెడ్డి వెంకట్ రెడ్డి, తంగళ్లపల్లి సునీల్, చాంద్ పాషా, పంజారబోయిన శ్రీనివాస్, మండల శ్రీనివాస్, యూత్ నాయకులు షాజహాన్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

- పట్టభద్రుల ఓటు హక్కు సాధనలో బీజేపీ ముందడుగు
- అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి
- బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి

ఆత్మకూర్ అక్టోబర్ 31 (జనం సాక్షి): ఆత్మకూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు నిర్వహించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీకి పట్టభద్రులు అండగా నిలవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వామి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మండల కన్వీనర్ ఇర్సడ్ల సదానందం, జిల్లా నాయకులు సముద్రాల రవి, అల్లి మహేందర్,మందపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేయించిన చెవుల రాకేష్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి) : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముమ్మరంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెవుల రాకేష్ ఆధ్వర్యంలోనాయకులు ఇంటింటికీ తిరుగుతూ అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా పాత ఓటర్లతోపాటు నూతనంగా గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తూ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షులు చెవుల రాకేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓట్లు అత్యధికంగా పడేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త పెల్లి నుండి అత్యధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేయిస్తున్నామని అన్నారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకొని వారు ఉంటే సర్టిఫికెట్లతో సంప్రదిస్తే తామే ఆన్లైన్లో నమోదు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ కోశాధికారి గంగుల రాజిరెడ్డి, గౌరవ సలహాదారుడు మారబోయిన యకరాజు, అశోక్, గౌరవఅధ్యక్షులు పులిగిల్ల రవీందర్,బాబు,సోషల్ మీడియా ఇన్చార్జి మారబోయిన దశరథ, మాజీ ఉపసర్పంచ్ మహేందర్,గోవిందు రజిత లింగస్వామి, మెతుకు నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, వెలకంటి మహేష్, వినోద్, గట్టు కుమారస్వామి గౌడ్, లింగ స్వామి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

బుచ్చంపేటలో రూ.35 లక్షలతో 7 సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో గ్రామాల అభివృద్ధి సాధ్యం: పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట, అక్టోబర్ 31 (జనంసాక్షి) మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఎస్సీ ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన 35 లక్షల రూపాయల వ్యయంతో 7 సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో మంగపేట మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం చూపుతూ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి, మండల నాయకులు చిన్నపెల్లి రాంబాబు, గడ్డం శ్రీహరి, గడ్డం పరమేష్, పన్నాల కొండల్ రెడ్డి, రాచకొండ సోమయ్య, ధర్మారపు యాకయ్య, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమివ్వాలి

యాసంగి సాగుకు ముందు నీటి లభ్యతపై అధికారులను సంప్రదించాలి

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి). ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో అందుబాటులో ఉన్న జలవనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రజలకు సూచించారు. రానున్న వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలని కోరారు. జిల్లాలో వానాకాలం పంటలకు రామప్ప సరస్సు ద్వారా 5,180 ఎకరాలు, లక్నవరం సరస్సు ద్వారా 4,500 ఎకరాలు, పాలెంవాగు ప్రాజెక్టు ద్వారా 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించినట్లు తెలిపారు. కన్నాయిగూడెం మండలం గంగారం గ్రామంలోని దేవాదుల పంపుహౌస్ ద్వారా జూలై 2026 నుంచి ఇప్పటివరకు సుమారు 16.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, ఎత్తైన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించినట్లు పేర్కొన్నారు. ఇకపై నీటి ఎత్తిపోతలు గోదావరిలో నీటి లభ్యతపై ఆధారపడి ఉంటాయని వివరించారు. ప్రాజెక్టు కట్టల పటిష్టత, కాలువల నిర్వహణ, తూముల మరమ్మతులను నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సరఫరా చేస్తున్న నీరు ఆయకట్టు చివరి భూములకు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.యాసంగి సాగుపై రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు సాగునీరు విడుదల చేయడం కష్టతరంగా మారిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. యాసంగి సాగుకు సన్నద్ధమయ్యే ముందు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించి, నీటి లభ్యత, విడుదల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. దేవాదుల పంపుహౌస్‌ల నిర్వహణను పర్యవేక్షిస్తూ, గోదావరిలో నీటి లభ్యతకు అనుగుణంగా జలాశయాలు, చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో ఎత్తైన ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కోరారు. పైపులైన్లలో లీకేజీలను గుర్తిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం కోసం సంప్రదించాల్సిన అధికారులు, యాసంగికి నీటి విడుదల మరియు ఆయకట్టుకు సరఫరా వివరాలు, సాగునీటికి సంబంధించిన సలహాల కోసం స్థానిక సహాయ ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లను సంప్రదించాలని సూచించారు. జిల్లా స్థాయిలో కింది అధికారులు బి అప్పల నాయుడు జిల్లా నీటిపారుదల అధికారి ములుగు ఫోన్ 9704678210, సీహెచ్ శంకరయ్య కార్యనిర్వాహక ఇంజినీర్ ఏటూరునాగారం, ఫోన్ 9441653031, కె నారాయణ కార్యనిర్వాహక ఇంజినీర్ ములుగు ఫోన్ 9492643623 సంప్రదించవచ్చని తెలిపారు.

మహిళా పోలీస్ స్టేషన్ సుబేదారి నుండి భీమారంలోని పోలీస్ క్వార్టర్స్‌కు తరలింపు

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (జనం సాక్షి) :వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పై అంతస్తులో నిర్వహించబడుతున్న హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ ను భీమారంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనానికి మార్చబడినది. వరంగల్ సిపి . శ్వేత , ఐపీఎస్ మహిళలకు, ఫిర్యాదుదారులకు పోలీస్ సేవలు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా ఈ చర్య తీసుకున్నారు , సుబేదారి పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీస్ స్టేషన్ ను నిర్వహించడానికి సరిపోవడం లేదు, అలాగే ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి స్థలం సరిపోవడం లేక పోవడం వల్ల, ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది, విశాలమైన ప్రాంగణం లో మహిళా పోలీస్ స్టేషన్ ను మరియు సర్వోదయ ఎన్జీవో ఆధ్వర్యం లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది2026 నవంబర్ 1వ తేదీ నుంచి హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ నూతన ప్రాంగణం నుంచి ప్రజలకు సేవలు అందిస్తుంది.కావున, ప్రజలు ఈ మార్పును గమనించి, నవంబర్ 1వ తేదీ నుంచి భీమారంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనంలో హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ సేవలను పొందగలరు.

బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు అంతా కృషి చేయాలి

4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్

హన్మకొండ నవంబర్ 1,(జనం సాక్షి): నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు అంతా కృషి చేయాలని 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ పిలుపునిచ్చారు. శనివారం రోజు 4వ డివిజన్ లో ఆయన పర్యటించారు. నిరుద్యోగులు, టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణ, బి ఆర్ఎస్ పార్టీ నాల్గవ డివిజన్ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, వంగ రాజేష్, ఇస్మాయిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి). దేశ సమైక్యత,సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాన్ని ఐకమత్యంగా ఉంచడంలో కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, దేశానికి దిశ, నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయూడని అన్నారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకిత మవుతానని,దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని అదనపు కలెక్టర్ అధికారులు, ఉద్యోగులచే రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

అమర్‌సింగ్ తండా గ్రామపంచాయతీలో జయంతి వేడుకలు

సర్పంచ్ జాటోత్ గంగా నరేష్

తొర్రూరు, అక్టోబర్ 31 (జనం సాక్షి): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా తొర్రూరు మండలంలోని అమర్‌సింగ్ తండ గ్రామపంచాయతీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ గంగా నరేష్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి, దేశ సమైక్యతకు బలమైన పునాది వేసిన మహనీయుడిగా పటేల్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ఎంఎస్ జేఏసీ నాయకులు గుంటి సురేష్...
- అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

చెన్నారావుపేట, అక్టోబర్ 31 (జనం సాక్షి): తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంఎస్ జేఏసీ) పిలుపుమేరకు తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల అమీనాబాద్ ఉపాధ్యాయులు దశలవారీ ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ 12 ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. పాఠశాల విద్యాశాఖలో మోడల్ స్కూల్ టీచర్లను విలీనం చేయడం ద్వారా వేతనాలు, సర్వీసు తదితర సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యలో విలీనం చేసి, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని జీవో 317ను అమలు చేసి ఉపాధ్యాయులు, సిబ్బందిని కొత్త మల్టీ జోన్లు, జోన్లు, జిల్లాల వారిగా కేటాయించాలన్నారు. నాణ్యమైన ఫలితాలు అందిస్తున్న మోడల్ స్కూళ్లపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను విడనాడాలని ఎంఎస్ జేఏసీ నాయకులు గుంటి సురేష్ డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలని మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని వారికి రావాల్సిన తుది ప్రయోజనాలు చెల్లించాలని టీజీటీ ఉపాధ్యాయులకు జూన్ 2013 నుంచి నోషనల్ సర్వీసును వర్తింపజేయాలని పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలు చెల్లించడంతో పాటు, సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయాలన్నారు. అంతేకాక

ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఉద్యోగుల ఆరోగ్య పథకం సౌకర్యం కల్పించాలని, జీవో 317ను అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, మోడల్ స్కూళ్లలో జూనియర్ లెక్చరర్ పోస్టులతో పాటు, హిందీ పీజీటీ ప్రతి పాఠశాలకు ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని టీజీటీ, పీజీటీ సైన్స్ ఉపాధ్యాయులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి హెచ్‌పిటి ఉపాధ్యాయులకు కనీస వేతనం నెలకు రూ. 35 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నవంబర్ 2, 3 తేదీల్లో స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలకు వినతి పత్రాల సమర్పణ, నవంబర్ 4, 5, 6 తేదీల్లో డీఈవో, కలెక్టర్లకు వినతిపత్రాలు, నవంబర్ 10, 11, 12 తేదీల్లో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలను కలిసి సమస్యల వివరణ, నవంబర్ 17న చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యా డైరెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రవి ప్రసాద్, యాకూబ్, నల్లతీగల యాకయ్య, సూరి బాబు, సధాకర్, మౌలాల్, అర్జున్, మంజుల, అమీన్ షరీఫ్, రాము, రాజేంద్ర ప్రసాద్, రవి, రాజు, సురేష్, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, పిడి రమేష్, శంకర్ నాయక్, జగదీశ్వర్ లు డిమాండ్ చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు, కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, కలెక్టరేట్ ఏ.ఓ శ్రవణ్ కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపర్డెంట్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో 50 శాతం కు పైగా బిఆర్ఎస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓట్లు పడేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మం లో మండల సమన్వయ కమిటీ మెంబెర్స్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, మారపాక రమేష్, మర్రి శ్రీధర్, భూక్యా లాలు, రచ్చ రవి, గుట్ట డైరెక్టర్ కొయ్యడ సత్తన్న, రాజవరం కాంటెస్ట్ సర్పంచ్ ఎడ్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పునః ప్రారంభం

- ప్రసవాలకు హుజురాబాద్, హనుమకొండ కి వెళ్లొద్దు
- మండలంలో ఉన్న గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి
- డిసిహెచ్ఓ డాక్టర్ వంశీ

కమలాపూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు, శస్త్ర చికిత్సలు తిరిగి పునః ప్రారంభం అయ్యాయని డిసిహెచ్ఓ డాక్టర్ వంశీ తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత కొన్ని నెలల క్రితం అనివార్య కారణాల వలన ప్రసవాలు ఆగిపోయాయని, పూర్తి స్థాయి వైద్యులు రావడంతో తిరిగి మళ్ళీ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగించేందుకు ఇదే ఆసుపత్రి లో శానిటేషన్ వర్కర్ గా పని చేస్తున్న మానస కి తొమ్మిది మాసాలు నిండి నొప్పులు రావడంతో శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో చేరారు. శనివారం ఉదయం స్త్రీల వైద్య నిపుణురాలు డా. ప్రణీత, డా.కిషన్ అధ్వర్యంలో మానస కి పెద్ద శస్త్ర చికిత్స చేశారు. దీంతో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిందని, తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మండలం నుండి దూర ప్రాంతాలకు వెళ్లడం కంటే మనకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో అనుభవజ్ఞులైన వైద్యులచే నార్మల్ డెలివరీ, పెద్ద శస్త్ర చికిత్సలు చేసుకోవడం ఉత్తమమన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు పెంచడానికి గ్రామాల్లో ఉన్న మా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహాయసహకారాలు అందిస్తారని తెలిపారు. నార్మల్ డెలివరీ లు కావడానికే గర్భిణీలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ నారాయణరెడ్డి, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీకాంత్ రెడ్డి, కమలాపూర్ సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ రవి, డాక్టర్ రవి ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ స్వప్న, డాక్టర్ ప్రావణ్య, డాక్టర్ స్నేహ, డాక్టర్ వరుణ్ మాధవ్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గా లోకేశ్వరి, నర్సింగ్ ఆఫీసర్లు స్వప్న, శీభ, సరిత, అనిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అంశంపై ఎలక్యూషన్ పోటీలు

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి) : యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, ప్రజాస్వామ్య వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ సంస్థ ద్వారా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ కళాశాలలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే ప్రధాన అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఎలక్యూషన్ (వక్తృత్వ) పోటీలు నిర్వహించారు. వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరా యువ భారత్ సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, డిసిఓ రాజు నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాధిక, కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. వన్ నేషన్ – వన్ ఎలక్షన్ అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని తమ అభిప్రాయాలను, ఆలోచనలను, విశ్లేషణలను స్పష్టంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమ న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రాజేందర్ నాయక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాధిక పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎన్నుకున్నారు.

విద్యార్థులకు బాలల హక్కులు, బాలల రక్షణపై అవగాహన

పర్వతగిరి అక్టోబర్ 31 (జనంసాక్షి) : వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కందుకూరి. పూజ అధ్యక్షతన నిర్వహిస్తున్న "సురక్షిత్ బచ్పన్ అభియాన్" ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పర్వతగిరి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు బాలల హక్కులు, బాలల భద్రత, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ చైర్‌పర్సన్, వి.బి. నిర్మల గీతాంబ మాట్లాడుతూ "జాతీయ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల భద్రత, బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి కందుకూరి పూజ, షీ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా వరంగల్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఆర్.సురేష్, పి.శ్రీనివాస రావు, ఆర్.రజినీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పర్వతగిరి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బాలల హక్కులు, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధం, బాలలపై జరిగే లైంగిక నేరాల నివారణ, సైబర్ భద్రత, మహిళలు మరియు బాలికల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా లేని జీవన విధానం

నేరడిగొండ అక్టోబర్31 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ఈ రబిలో నీటి లభ్యత, విద్యుత్ అంతంతా ఉంటుందని అనడంతో మరొక పక్క కరువు జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకి రైతు భరోసా తో పాటు పరిహారం ఇచ్చేలా చూడవలసిన అవసరం ఉందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న పేర్కొన్నారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు రైతు భరోసా నిధులకోసం ఎదురు చూసే పరిస్థితి దాపూరించిందని, రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలనుండి రుణ విముక్తి చేయాల్సిన అవసరం ఉంది, ప్రస్తుతం ఏలినినో ప్రభావం మూలంగా వాతావరణంలో పెను మార్పులు కనిపిస్తున్నాయని, ఆయన అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ లో వేసిన పంటలు చేతికి వచ్చిన, ఈ పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల ఫసల్ భీమా పతకాన్ని అమలు చేయక పోవడంతో, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా నిధుల కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని, రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణ, అరవింద్ ఫకీర్ హేమ్లా రాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల మోకాళ్లపై నిరవధిక సమ్మె

ఏటూరునాగారం, అక్టోబర్ 31(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరావాదిక సమ్మెలో భాగంగా 19వ రోజు ఎన్ హెచ్ ఎం జేఏసీ సభ్యరాలు సుకన్య ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ మోకాళ్లపై నిరవధిక సమ్మెకు పోనుకున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న 17,000 మంది ఉద్యోగులు అన్ని రకాల క్యాడర్లు సమ్మె ఈనెల 13 నుంచి ఉధృతం చేశారు గత 20 సంవత్సరాల నుంచి వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలను వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున 17వేల మంది ఉద్యోగులు రోడ్డుపై నిరవధిక సమ్మెకు పూనుకున్నారు గత ప్రభుత్వాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు గద్దె దిగిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుత సమ్మెకు పూనుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తారని ఉద్యోగ భద్రత కల్పిస్తారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ధీమాగా ఉన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే జాతీయ ఆరోగ్యం మిషన్ లో ఉద్యోగాలు చేస్తున్న 17వేల మంది ఉద్యోగులకు రెగ్యులరేషన్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తూ పెంచిన జీతాలు వెంటనే విడుదల చేయాలని మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రస్తుత దినాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ డిఇఓ బ్లడ్ బ్యాంక్ నర్సింగ్ సిస్టర్స్ ఎఫ్ ఎన్ ఓ లు ఎస్ ఎన్ సి యు సిస్టర్స్ సపోర్టింగ్ స్టాఫ్ సెక్యూరిటీ కాంటిజన్స్ వర్కర్స్ శ్వేత, ప్రవంతి, దివ్య, మమత, మానస, కౌసల్య, నిర్మల, సత్యవతి, దేవరాజ్, కృష్ణ, యశోద, చిన్నన్న, మురళి, సంపత్, వెంకట్, భరత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం: తాటి కృష్ణ

మంగపేట, అక్టోబర్ 31 (జనంసాక్షి) : మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఇటీవల మృతి చెందగా, శనివారం ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ హాజరయ్యారు. అనంతరం తాటి కృష్ణ పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రీనివాసరెడ్డి సోదరులు అన్నపురెడ్డి రాణా ప్రతాపరెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణతో పాటు పుల్సాం పురుషోత్తం, చిట్టిమల్ల సమ్మయ్య, కర్ర రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, పబ్బోజు సత్యనారాయణ, యలవర్తి శ్రీనివాస్, అంతటి విజయనాగరాజు, జంపాల కరుణాకర్, పగడాల వెంకట్ రెడ్డి, గంగుల శ్రీను, బత్తుల వెంకన్న, దోమల నరసయ్య, భతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్లెడలో వార సంత ప్రారంభం

పర్వతగిరి, అక్టోబర్ 31 (జనంసాక్షి) : పర్వతగిరి మండలం ప్రజలు, వ్యాపారులు మరియు వినియోగదారుల సౌకర్యార్థం కల్లెడ గ్రామంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా అంగడి (వారపు సంత)ను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తక్కలపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ నూతన అంగడి (సంత) 05-11-2026 గురువారం ఉదయం కల్లెడ గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని,ఈ అంగడి (సంత) ప్రతి వారం గురువారం రోజున కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా వ్యాపారం నిర్వహించుకునే అన్ని రాదార్లకు (వ్యాపారులకు) ఉచిత సౌకర్యం కల్పించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.

కాలే కుమారస్వామికి సత్కారం

గూడూరు, అక్టోబర్31 (జనంసాక్షి): ఇటీవల గూడూరు మండలం కురుమ సంఘం మండల కమిటీలో కురుమ సంఘం మండల ఉపాధ్యక్షునిగా ఎన్నికైన బొల్లెపెల్లి గ్రామానికి చెందిన కాలే కుమారస్వామిని శనివారం గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు ధారావత్ బాలాజీ నాయక్,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ఎడ్ల నరేష్ రెడ్డి,బొల్లేపల్లి అయోధ్యపురం సర్పంచులు మహేష్, అభిరామ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్రెమ్ వీరస్వామి,పూజారి శంకర్, రాసమల్ల యాకయ్య,పేరాల సురేందర్,మోహన్,రాసమల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి ఘన నివాళి

తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

పాలకుర్తిలో..

రెబ్బెనలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 31(జనంసాక్షి) : సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఐక్యతా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు నివాళులు

పెద్దవంగర జీపీలో..

పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి జీపీలో..

సిర్పూర్‌టిలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ

గోవిందరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో..

శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కార్యాలయ ప్రాంగణంలో

4న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో

కెరమెరి, అక్టోబర్ 31 (జనంసాక్షి) : కెరమెరి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు. ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశం నవంబర్ 4, బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు కెరమెరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ,తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను 50 కాపీలు చొప్పున నవంబర్ 2వ తేదీ లోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

పరకాల ఏసీపీ సతీష్ బాబు

ఆత్మకూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి): శనివారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలోసర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా గుండా మణికుమార్ ఎన్నిక

చిట్యాల, అక్టోబర్ 31(జనం సాక్షి): భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఉపాధ్యక్షుడిగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుండా మణికుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నందుకు గుర్తింపుగా ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు.

ఎండుతున్న పంట పొలాల పరిశీలన

ఖానాపూర్ రూరల్ 31 అక్టోబర్ (జనం సాక్షి): మండలంలోని అడవిసారంగాపూర్ గ్రామంలో ఏలినినో ప్రభావంతో పంటలు ఎండిపోతున్నాయంటూ ఇటీవల ప్రచురితమైన వార్తకు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ శనివారం గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎండిపోతున్న పంటల పరిస్థితిని రైతులతో కలిసి పరిశీలించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పుల ప్రభావంతో పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రైతులు పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు పొందాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు.

కాంగ్రెస్ నాయకులకు నచ్చినవారికే ఇళ్లు కేటాయిస్తున్నారని సీపీఎం ఆరోపణ

వాజేడు, అక్టోబర్ 31(జనం సాక్షి) : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత లోపిస్తోందని, అర్హులైన పేదలకు కాకుండా అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులకు నచ్చినవారికి, ముడుపులు చెల్లించినవారికి ఇళ్లు కేటాయిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు అనుకూలమైన వారికి ప్రాధాన్యత ఇచ్చారని, రెండో విడత కేటాయింపుల్లోనూ సర్పంచులు, స్థానిక నాయకులకు అనుకూలమైన వ్యక్తుల పేర్లను ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా, తమకు అనుకూలమైన గ్రామ పంచాయతీలకు అధిక సంఖ్యలో ఇళ్లు కేటాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత నాలుగు రోజులుగా మండల పరిషత్ కార్యాలయ పరిసరాల్లో అధికార పార్టీ నాయకుల మధ్య ఇళ్ల కేటాయింపుల విషయంలో వాదోపవాదాలు జరుగుతున్నాయని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా మండల పరిషత్ కార్యాలయ కేంద్రంగానే సాగుతోందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి, అర్హులైన పేదలను గుర్తించి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని రఘుపతిరావు డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ పార్టీ ఘన్‌పూర్ టౌన్ ఏరియా కన్వీనర్‌గా ఆకారపు అశోక్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 31 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఘన్‌పూర్ టౌన్ ఏరియా కన్వీనర్‌గా రాజన్న వీరాభిమాని పట్టణ కేంద్రానికి చెందిన ఆకారపు అశోక్ ని నియమించడం జరిగిందని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆకారపు అశోక్ మున్సిపల్ ఇన్‌చార్జ్ తాటికొండ సురేష్ , మున్సి పల్ కన్వీనర్ మారేపల్లి ప్రసాద్ బాబు , టౌన్ కో ఆర్డినేటర్లు, యూత్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి, పార్టీ కార్యక్రమా ల నిర్వహణకు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి కృషి చేయాలని డాక్టర్ తాటికొండ రాజయ్య ఆకాంక్షించారు.

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ తేదీలు ఖరారు

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి) : జిల్లాలోని ఐసీడీఎస్ తాడ్వాయి మరియు వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 31 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 104 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించుటకు శ్రీయుత జిల్లా కలెక్టర్ గారు అనుమతి తెలిపినారు.

1.తాడ్వాయి(ప్రాజెక్ట్ అంగన్వాడీ టీచర్ పోస్టులు: 04.11.2026ఉ:11.0 గంటల నుండిసా: 4.00 గం:వరకు

2.వెంకటాపురం (ప్రాజెక్ట్ అంగన్వాడీ టీచర్ పోస్టులు:05.11.2026 ఉ:11.00 గంటలనుండి సా:4.00గం: వరకు

3.తాడ్వాయి ప్రాజెక్ట్ అంగన్వాడీ హెల్పర్ పోస్టులు:06.11.2026 ఉ: 11.00 గంటలనుండి సా:4.00గంటల వరకు

4.వెంకటాపురం ప్రాజెక్ట్ అంగన్వాడీ హెల్పర్ పోస్టులు:07.11.2026 ఉ: 11.00 గంటలనుండి సా 4.00 గం వరకు పై తేదీలలో ములుగులోని ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. కావున సంబంధిత సిడిపిఓ ఆఫీస్ నందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలనలో అర్హులని ధ్రువీకరించబడిన వారు మాత్రమే, పైన తెలిపిన తేదీలలోనిర్ణీత సమయానికి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత సూచించారు. అర్హుల జాబితాను సంబంధిత మండల పంచాయతీ, మండల తహశీల్దార్, మరియు సిడిపిఓ కార్యాలయాల్లో మీ సమాచార నిమిత్తం ఉంచబడినవని(డిస్ ప్లే) తెలియజేయుచున్నాము.

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో కీలకం

పెద్దవంగర అక్టోబర్ 31(జనం సాక్షి) : భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణే లక్ష్యంగా పెద్దవంగర గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లిగ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్‌లి ప్రజలకు ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి ఇంటి ఆవరణలో లిఇంకుడు గుంతలులి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెంపొందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్, గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

తక్కువ తూకంతో విక్రయిస్తే కఠిన చర్యలు

- **బియ్యం, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు**
- **నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై 10 కేసులు నమోదు**

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 31(జనంసాక్షి): వినియోగదారులకు సరుకులను నిర్ణీత తూకం కంటే తక్కువగా విక్రయిస్తూ మోసాలకు పాల్పడితే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కూచన మనోహర్ హెచ్చరించారు. శనివారం వరంగల్ పట్టణంలోని పలు బియ్యం దుకాణాలు, కిరాణా, జనరల్ స్టోర్లలో తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాలను తూకం వేయగా, 26 కిలోలుగా పేర్కొన్న బస్తాల్లో కేవలం 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు గుర్తించి మరియు ప్యాకేజ్డ్ కమొడిటీస్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై 10 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కూచన మనోహర్ మాట్లాడుతూ, ప్రతి వ్యాపారి ప్యాకింగ్ చేసిన సరుకులపై నికర బరువును స్పష్టంగా ముద్రించాలని, ప్రకటించిన బరువుకు అనుగుణంగానే వినియోగదారులకు సరుకులు విక్రయిం చాలని సూచించారు. బస్తాలపై పేర్కొన్న బరువు కంటే తక్కువగా సరుకులు విక్రయిస్తే తూనికలు, కొలతల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు సైతం సరుకులు కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్లపై ముద్రించిన నికర బరువును, తూకాన్ని పరిశీలించాలని సూచించారు. వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వినియోగదా రుల హక్కులను కాపాడేందుకు తనిఖీలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

శ్రమదానం నిర్వహించిన సర్పంచ్

గోవిందరావుపేట (జనంసాక్షి) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల అన్నారు. శనివారం గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, మురికి కాలువలు, పారిశుద్ధ్య పనులను సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, శంకర్, సురేష్, హానీ, సంధ్య, బిక్షపతి, భూక్య శ్రీను బోల్ల, రాజాలు, వెంకన్న, నరేష్,రాజేందర్,నవీన్ మహిళలు, యువకులు,పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్యక్షుడి ఎన్నికపై వెనక్కి తగ్గేది లేదు

సురేష్‌నే అధ్యక్షుడిగా కొనసాగిస్తాం మున్సిపల్ చైర్‌పర్సన్ అంక మౌనిక మహేందర్

ఖానాపూర్ రూరల్ 31 అక్టోబర్ (జనం సాక్షి): హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా మంత్ర రాజ్యం సురేష్ నే కొనసాగిస్తామని, ఆయన ఎన్నిక విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ అంక మౌనిక మహేందర్ స్పష్టం చేశారు. మహాలక్ష్మి ఆభరణాల అప్పగింత పేరుతో సమావేశం నిర్వహిస్తూ కొందరు వ్యక్తిగత స్వలాభం కోసం ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం తన నివాసంలో ఖానాపూర్, తిమ్మాపూర్ వీ డి సి అధ్యక్షులు సతీష్‌రావు దేశ్‌పాండే, బీసీ రాజన్నలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.గతంలో నిర్వహించిన సమావేశంలో లెక్కలు పారదర్శకంగా ఉన్నాయని, సేవలు కూడా అత్యుత్తమంగా ఉన్నాయని అందరూ అభిప్రాయపడ్డారని తెలిపారు. అందరినీ సంప్రదించిన తర్వాతే సురేష్‌కు మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించామని, గతంలో మాదిరిగానే సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్ల సమక్షంలో ఎన్నిక నిర్వహించామని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీలోపు పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకుంటామని, అదే సమావేశంలో బతుకమ్మ ఉత్సవాల బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఉత్సవాల ఖర్చులు పోను రూ.53 వేల మిగులు బడ్జెట్ ఉన్నట్లు లెక్కలు చూపించారన్నారు. పట్టణానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణ కోసం దీపావళి తర్వాత ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు లాండెరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

దండేపల్లి సెప్టెంబర్ 31 (జనం సాక్షి) : దండేపల్లి మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన బోయిని చంద్రయ్య (70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్, పార్టీ కార్యకర్తలు తాళ్లపేటలోని మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ

భీమిని అక్టోబర్ 31 (జనంసాక్షి) : భీమిని మండలంలోని ఎంపీపీ ఎస్ చెన్నాపూర్ పాఠశాలలో శనివారం హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్ ను అందించారు. అనంతరం హెల్పింగ్ ఫౌండేషన్ సిబ్బంది మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారంగా విద్యార్థులకు కొంతమేరనైన ఆర్థిక భారం తగ్గించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. విద్య అనేది భారం కాకుండా విద్యార్థులు సంతోషంగా చదువుకోవాలనేదే హెల్పింగ్ ఫౌండేషన్ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలమూరి ఫౌండేషన్ వారి మంచిర్యాల జిల్లా వాలంటీర్లు ఉమేష్, విశ్వనాథ్ అఫ్జల్ పాషా మరియు పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, ప్రియదర్శిని , ప్రభాకర్ ,పాల్గొన్నారు.

విద్యానగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఖానాపూర్ రూరల్ 31 అక్టోబర్ (జనం సాక్షి): పట్టణంలోని 11వ వార్డు విద్యానగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ చిన్నం సత్యం ప్రారంభించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల, సహకారంతో మంజూరైన ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో రోడ్డు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను పరిష్కరించేందుకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు మంజూరవుతున్నాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లాలు నాయక్, మున్సిపల్ ఏఈ జాడి శ్రీనివాస్, సిబ్బంది సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.